



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గుంటూరు పల్నాడు

శుక్రవారం 8 ఆగస్టు 2025 పేజీలు 8

## చేనేత కుటుంబానికి..

# నేతన్న భరోసా రూ.25వేలు



- ఏడాదికి ప్రభుత్వంపై రూ.190కోట్ల భారం
- చేనేత మ్యూజియంలో ప్రగడ కోటయ్య జయంతి
- నాగరికత నేర్పిన నేతన్న
- సెలూన్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్
- 40 వేల షాపులకు ప్రయోజనం
- 11వ జాతీయ చేనేత దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- చేనేత కళాకారులతో సీఎం ముఖాముఖి

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : రాష్ట్రంలోని చేనేత కళాకారుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి

మిగతా 3లో

### విధుల నిర్వహణలో

# డీఈవో నిర్లక్ష్యం

- డిప్యూటీ డీఈవో లే కళ్ళు, చెవులు.
- ఇంకా పూర్తిగా పంపిణీ కానీ విద్యా కానుక కిట్లు..
- అన్నిటికీ మూలం... అమ్యామ్యాలే...!?



**పల్నాడు జిల్లా మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా విద్యా శాఖ వ్యవహారం రోజు రోజుకి దిగజారి పోతుంది. కొన్ని స్కూళ్లు మినహాయిస్తే ఎక్కువ శాతం పాఠశాలలన్నీ నిబంధనలకు విరుద్ధంగానే నడుస్తున్నాయి. రెగ్యులర్ జిల్లా విద్యాశాఖ అధికారి లేకపోవడమే ఇందుకు కారణమని తెలుస్తోంది. నాలుగు రోజులు ఉండిపోయే వాళ్ళం మనకెందుకులే అన్న ఆలోచనలో పల్నాడు జిల్లా విద్యాశాఖ అధికారి విధులు నిర్వహిస్తున్నారెమో అనే సందేహం కలుగుతోంది. జీతం ఒకచోట.. ఉద్యోగం మరోచోట కావడమే దీనికి కారణంగా తెలుస్తోంది. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ప్రత్యేకంగా విద్యా వ్యవస్థ అభివృద్ధికై శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నా పల్నాడు జిల్లా అధికారుల్లో మాత్రం చలనం రావడం లేదు.

మిగతా 2లో...



### తెనాలి, పొన్నూరులో

# విజిలెన్స్ దాడులు

**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ విభాగం ఎస్పి డి.సూర్య శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు గురువారం తెనాలి, పొన్నూరు పట్టణాల్లోనే విత్తన విక్రయదారుల దుకాణాలపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. తెనాలి పట్టణం, గాంధీనగర్, నందుల పేట, కవిరాజా పార్క్ సమీపంలోని వినాయక ఎంటర్ప్రైజెస్ విత్తన విక్రయ దుకాణంలో మొదటగా జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ విభాగం , స్థానిక వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి పలు లోపాలను గుర్తించారు. ముఖ్యంగా మన రాష్ట్రం లోని ప్రముఖ విత్తన సంస్థకు సంబంధించి పేరుతో కూడి అదే పేరుతో తెలంగాణ రాష్ట్రంలో నుండి అనుమతులు లేకుండా వరి విత్తనాల

మిగతా 3లో...

# విధుల నిర్వహణలో డీఈవో నిర్లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

సుమారు మూడు మాసాల కాలం గడుస్తున్నప్పటికీ నేటికీ పూర్తిస్థాయిలో విద్యా కానుక కిట్లు పంపిణీ జరగలేదు. మరోవైపు విద్యార్థులను ఆటపాటలకు దూరం చేస్తున్న విద్యాసంస్థలపై కన్నెత్తి చూడడం లేదు. ఇంకోవైపు అనుమతులు ఒకచోట... విద్యాసంస్థలు మరోచోట నిర్వహిస్తున్న సదరు బడా విద్యా సంస్థల జోలికి వెళ్లడం లేదు. డీఈవో కార్యదర్శి సిబ్బందికి కూడా పూర్తిస్థాయిలో స్వేచ్ఛ ఇచ్చినట్లుగా తెలుస్తోంది. ఇదంతా జిల్లా విద్యాశాఖ అధికారి కి తెలియకుండానే జరుగుతుందా.. తెలిసే కాసుల కోసం కక్కుర్తి పడి ఇలా వ్యవహరిస్తున్నారా అని అనుమానాలు పల్నాడు జిల్లా వాసులు వ్యక్తం చేస్తున్నారు.

పల్నాడు జిల్లా చాలా విశాలంగానూ, అభివృద్ధిలోనూ.. విద్యాభివృద్ధిలోనూ... వెనుకబడిందిగానూ ఖ్యాతిగాంచింది. జిల్లా కేంద్రం నుండి మారుమూలన ఉన్న వెల్దుర్తి, మాచర్ల మండలాలలోని పాఠశాలల తనిఖీలకు వెళ్లాలంటే సుమారు 100 కిలోమీటర్లకు పైమాటే. ఆ విధంగా ఏదైనా ఒక పాఠశాలలో ఒక మూలక వెళ్లి పరిశీలించి రావాలంటే ఒకరోజు సమయం కేటాయించాల్సిందే. అటువంటి పరిస్థితులు ఉన్నప్పటికీ జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి విద్యాభివృద్ధిలో గణనీయమని అభివృద్ధి సాధించాలని, డ్రాప్ అవుట్ తగ్గించాలని విద్యాశాఖ మంత్రి లోకేష్ పదేపదే చెబుతున్నప్పటికీ పలనాడు జిల్లా అధికారుల చెవికి ఎక్కడం లేదు.

**ఇప్పటికీ పంపిణీ కాని విద్యా కానుక కిట్లు..**

పల్నాడు జిల్లాలో విద్యా సంవత్సరం ప్రారంభమై మాసాల దాటుతున్నప్పటికీ 07-08-25 నాటికి కూడా ఇంకా కానుక చెట్లు పంపిణీ కాలేదంటే పల్నాడు జిల్లా విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం ఏ మేరకు ఉందో మనం అర్థం చేసుకోవాల్సి ఉంది. కొన్ని పాఠశాలల్లో విద్యా కానుక కిట్లలో భాగంగా బ్యాగులు పంపిణీ చేస్తే.. మరికొన్ని పాఠశాలల్లో బుక్స్ పంపిణీ చేసి మామ అనిపిస్తున్నారు. జగన్ మామ ఉండగా తొలిరోజే విద్యా కానుక ఇట్లు అనగా.. బాబు ప్రభుత్వంలో విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని కొందరు విద్యార్థులు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం ఏది ఉన్న విద్యార్థులకు అన్యాయం జరిగితే సహించేది లేదని, విద్యార్థులకు విద్య నందించే విషయంలో అలక్ష్యం ప్రదర్శిస్తే ఒప్పుకునేది లేదని విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి.

**డైట్ కాలేజీ టు డిఈఓ...**

బోయపాలెం డైట్ కళాశాలలో ప్రిన్సిపాల్ గా ఉన్న అధికారిణి పల్నాడు జిల్లాకు విద్యాశాఖ అధికారిగా ఇన్చార్జి బాధ్యతలను ప్రభుత్వ అప్పగించింది. ఈ బాధ్యతల అప్పగించిన వెనుక వారి భర్త అంతకుమించి పెద్ద పోస్టులో ఉండటమే కారణం అనే విమర్శలు ఉన్నాయి. ఆమె విద్యాశాఖ అధికారిగా ఈ జిల్లాకు వచ్చినప్పటి నుంచి అనేక వివాదాలు ఏర్పడుతున్నాయి. అటు డైట్ కళాశాల, ప్రిన్సిపాల్ గానూ, ఇటు జిల్లా విద్యాశాఖ ఇంచార్జ్ అధికారిగానూ పూర్తిస్థాయిలో న్యాయం చేయలేకపోతున్నారని విమర్శలు లేకపోలేదు. డైట్ కళాశాలలో కూడా పర్యవేక్షణ లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని కొందరు ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. పల్నాడు జిల్లా డీఈఓ గానూ విధులు నిర్వర్తించడంలో ఆమె పూర్తిగా విఫలమైనట్లు చెబుతున్నారు. ఆమె డిఈఓ కార్యాలయంలో పనిచేసే సిబ్బంది, ఇతర అధికారుల మీద ఆధారపడి పనిచేస్తోందని విమర్శలు లేకపోలేదు. డీఈవో కార్యాలయం ఉద్యోగుల విధివిధానాలపై పట్టు సాధించలేక పోయారని ఆమె వ్యవహార శైలిని గమనించిన వారందరికీ అర్థమవుతుంది. డిఇఓ వైఫల్యాలను ఆసరాగా చేసుకొని కొంతమంది కార్యాలయ సిబ్బంది పెద్ద మొత్తంలో లంచాలు గుంజుతున్నారే విమర్శలు వస్తున్నాయి.

**టూర్ డైరీలో వాస్తవాలు..**

పల్నాడు జిల్లాలోని మాచర్ల, వెల్దుర్తి, దుర్గి, గురజాల, వినుకొండ నియోజకవర్గం లోని అనేక ప్రాంతాల్లోని పాఠశాల్లో విద్యాబోధిని ఎలా జరుగుతుందని అంశాన్ని ఇప్పటివరకు సరిగ్గా పర్యవేక్షణ పరిస్థితి లేదని కొందరు అధ్యాయాలు చెబుతున్నారు. పాఠశాలల పరిశీలన, తనిఖీలకు వెళ్లకుండానే వెళ్లినట్లుగానే మేనేజ్ చేస్తున్నారని తెలిసింది. టూరు డైరీ ని పరిశీలించి విచారిస్తే ఎంత దూరంలో ఉన్న పాఠశాలలను ఎన్నిసార్లు పర్యవేక్షించారు అయినా ఖర్చులేమిటి, ఆయా టూర్లలో గమనించిన తప్పొప్పులు ఏమిటి అనే అంశాలను ప్రస్ఫుటంగా వెల్లడిస్తాయి. టూరు డైరీ ప్రకారం తనిఖీల సందర్భంలో గమనించిన లోపాలపై ఇప్పటివరకు తీసుకున్న చర్యలను గురించి ఇప్పటివరకు వెల్లడించకపోవడం కోసమెరుపు. విచారణ జరిపితే టూరు డైరీ ఆధారంగా వాస్తవాలు బయటపడే అవకాశం ఉంది. సంబంధిత డీఈఓ భర్త సచివాలయంలోని విద్యాశాఖ భవనంలో పనిచేస్తూ పల్నాడు జిల్లా డివో కార్యాలయాన్ని కూడా పర్యవేక్షిస్తూ అన్ని సర్దుబాటు కార్యక్రమాలు చేపడుతున్నారని విమర్శలు ఉన్నాయి.

**ఇప్పుడు డీఈవోలే కళ్ళు... చెవులు...**

ప్రభుత్వ యంత్రాయానికి అధికారులు కళ్లు చెవులుగా పనిచేస్తారు. అలాగే ఏదైనా ఒక సంస్థ అధిపతికి, ఉన్నత అధికారికి నమ్ముకున్న ఒకరిద్దరు అధికారులే కళ్ళు చివులుగా పనిచేస్తుంటారు. కిందిస్థాయి ఉద్యోగులపై ఆధారపడడం తప్పు కాదు. వారిని నమ్మడం అంతకన్నా తప్పుకాదు. కానీ వారు చెప్పింది నిజమని నమ్మి, వారు చెప్పినట్లే చేయడం కచ్చితంగా తప్పే అని చెవితో చెబుతోంది. కింది స్థాయి ఉద్యోగుల మాటలు నమ్మి విని మోసపోయి ఉద్యోగాలు పోగొట్టుకున్న అధికారులు ఎందరో చరిత్రలో ఉన్నారు. అదే కోవలో పన్నాడు జిల్లా డీఈఓ ఉన్నారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సదరు డిఈఓ జిల్లాలోని అన్ని పాఠశాలలకు తనిఖీలకి సక్రమంగా వెళ్లకపోవడం వల్ల పరిస్థితులు అధ్వానంగా మారాయని సదురు కార్యాలయం ఉద్యోగులే బహిరంగంగా చెప్పుకుంటున్నారు. ఉద్యోగ మధ్య నెలకొన్న వివాదాలే కార్యాలయం జరుగుతున్న విధివిధానాలను బయటపడేలా చేస్తున్నాయని తెలుస్తోంది. కింది స్థాయి ఉద్యోగుల మాటలు నమ్మడానికి ఆమ్యామ్యాలే కారణమని బహిరంగంగా చర్చించుకుంటున్నారు.

## శివశంకర్‌ను నాలుగు వారాల్లోగా ఏపీకి కేటాయించాలంటూ.. క్యాట్ ఆదేశాలు జారీ

**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఐఏఎస్ అధికారి శివశంకర్ లోతేటి విషయంలో కేంద్ర కార్యదర్శిపై క్యాట్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఐఏఎస్ అధికారి శివశంకర్‌ను ఏపీకి కేటాయించాలన్న హైకోర్టు ఆదేశాలను అమలు చేయకపోవడంపై క్యాట్ తీవ్ర స్థాయిలో మండిపడింది. ఈ విషయంలో డీఓపీటీ సెక్రటరీపై ఆగ్రహం వ్యక్తం చేసిన క్యాట్.. కోర్టు ధిక్కరణ చట్టం కింద నోటీసులు జారీ చేసింది. శివశంకర్‌ను నాలుగు వారాల్లోగా ఏపీకి కేటాయించాలంటూ.. క్యాట్ ఆదేశాలు జారీ చేసింది. శివశంకర్‌ను ఏపీకి బదిలీ చేయాలని హైకోర్టు జూలై 3న ఉత్తర్వులు జారీ చేసింది. ఆ గడువు జూలై 31తో ముగిసింది. అయితే.. ఇప్పటికీ ఉత్తర్వులు అమలు చేయకపోవడంపై శివశంకర్ క్యాట్‌ను ఆశ్రయించారు. శివశంకర్ తరుపు న్యాయవాది పదిరి రవితేజ తన వాదనలును బలపరిచారు. విచారణకు డీఓపీటీ సెక్రటరీ బదులు డిప్యూటీ సెక్రటరీ హాజరుకావడంతో క్యాట్ ఆగ్రహం వ్యక్తం చేసింది. రెండు వారాల్లోగా ఉత్తర్వులు అమలు చేయాలని, లేని పక్షంలో డీఓపీటీ సెక్రటరీ జీతాన్ని నిలిపివేస్తామని క్యాట్ హెచ్చరించింది.

## రమేష్ యాదవ్ పై దాడి అమానుషం

**– బీసీ సెల్ అధ్యక్షులు దారం అశోక్**




**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై అధికార పార్టీ నాయకులు దాడి చేయడం అమానుషం అని ప్రత్తిపాడు నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షుడు దారం అశోక్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. గుంటూరు శివారు ఏటుకూరు బైపాస్ లోని ప్రత్తిపాడు నియోజకవర్గం కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అశోక్ కుమార్ మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బలహీన వర్గాల పై దాడులు ఎక్కువగా జరుగుతున్నాయి అని అన్నారు. జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో ఓటమి భయంతో నే కూటమి నేతలు దాడి కి పాల్పడుతున్నారని అన్నారు. ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై దాడి చేసిన వారిని శిక్షించే వరకు బిసి సెల్ తరుపున పోరాటం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని ఆరోపించారు. రాజకీయాలు ఎల్లవేళలా ఒకేలా ఉండవు అని కూటమి నేతలు గుర్తుంచుకోవాలని అన్నారు. సమావేశంలో గుంటూరు జిల్లా బీసీ సెల్ కార్యదర్శి గుండు నాగరాజు, పత్తిపాడు మండల కన్వీనర్ చల్ల హనుమంతు యాదవ్, కుర్నూతుల సర్పంచ్ ఎర్రాకుల గోపాలకృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై రైతు సేవా కేంద్రం సిబ్బందికి శిక్షణా కార్యక్రమం





**ఈపూరు మేజర్ న్యూస్ :** ఈపూరు మండలం ఈపూరు గ్రామం లోని రైతు సేవ కేంద్రంలో ఈపూరు బొల్లాపల్లి శావల్యాపురం మండలాలలోని రైతు సేవా కేంద్రం సిబ్బందికి మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా చివరి రోజు సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా శిక్షకుడు సైదయ్య, మండల వ్యవసాయ శాఖ అధికారి రామారావు హాజరు కావడం జరిగింది. సైదయ్య మాట్లాడుతూ ప్రతి రైతు అంతర పంటల విధానం ఆచరించాలని దీని వలన రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందని తెలియజేయడం జరిగింది. మిరప పంటలో అంతర పంటలుగా ఉల్లి, బంతి, కొత్తిమీర,ముల్లంగి మరియు సజ్జ వేయాలి చెప్పడం జరిగింది. ఈ విధానం వలన మిరప పంటకు ఆశించే తామర పురుగు రసం పీల్చే పురుగులు నివారించవచ్చని తెలియజేయడం జరిగింది. అంతేకాకుండా రైతుకి అంతర పంటల ద్వారా అదనపు ఆదాయం లభిస్తుందని తెలియజేయడం జరిగింది. అంతేకాకుండా భూమి వివిధ రకాల మొక్కలు ఉండటం వల్ల సారవంతం అవుతుందని తెలియజేయడం జరిగింది. ఈ సంవత్సరం ప్రతి గ్రామంలో ప్రకృతి వ్యవసాయం అమలు జరుగుతుందని తెలియజేయడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఈ సంవత్సరం రైతు సేవా కేంద్రం సిబ్బంది ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సమన్వయంతో అన్ని గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయం ముందుకు తీసుకు వెళ్ళడం జరుగుతుందని, రైతులందరూ అన్ని పంటల్లో అంతర పంటలు విధానం ఆచరించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి డివిజన్ మాస్టర్ ట్రైనర్ తిరుపతిరావు, శివలక్ష్మి యూనిట్ ఇన్ చార్జెస్ ఆంజనేయులు ,హనుమంతరావు లక్ష్మీ దుర్గ ,లక్ష్మణ నాయక్, నాగరాజు, మోడల్ మేకర్స్ భాస్కరరావు ప్రకాష్ రావు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## విద్యార్థి సమస్యల పరిష్కారంపైనే స్టూడెంట్స్ యూనియన్ గురి

**– గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్**
**– సేవా కార్యక్రమాలతో పానుగంటి జన్మదిన వేడుకలు**

**గుంటూరు మేజర్ న్యూస్ :** విద్యార్థులే నవ సమాజ నిర్మాతలని గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్ వ్యాఖ్యానించారు. అటువంటి విద్యార్థులు చదువుకునే క్రమంలో ఎదుర్కొనే సమస్యల పరిష్కారం కోసం వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాజీలేని పోరాటం చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. అందులో భాగంగానే స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య నేతృత్వంలో ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టళ్ల సమస్యలపై అధ్యయనం చేసి, ఆందోళన వ్యక్తం చేసిన తీరును ఆయన ప్రత్యేకంగా అభినందించారు. వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య జన్మదిన వేడుకలు గురువారం గుంటూరులో ఘనంగా జరిగాయి. వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వినోద్, నగర అధ్యక్షుడు రవీంద్ర ఆధ్వర్యంలో వినూత్న సేవా కార్యక్రమాలతో సాగిన ఈ వేడుకలలో తొలుత బ్రాడీపేటలోని శ్రీ సాయి దీన జన సేవా సమితిలో స్వయంగా దివ్యాంగులే పానుగంటి బర్త్ డే కేక్ కట్ చేశారు. అక్కడి వారికి నేతలు పండ్లు పంచిపెట్టారు. అనంతరం శ్రీనగర్ 7వ లైనులోని మాతృశ్రీ ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా బందా రవీంద్రనాథ్ మాట్లాడుతూ, విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం పానుగంటి చైతన్య చేస్తున్న కృషి అనిర్వచనీయమని అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి), షేక్ రోషన్, గీతా మందిరం ఛైర్మన్ వెలుగూరి రత్నప్రసాద్, బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓర్సు శ్రీనివాసరావు, సత్యవతి, శంకర్, విద్యార్థి నేతలు గంటి, బాజీ, మల్లెల రామకృష్ణ, అజయ్, సాయి, తిరుపతిరావు, దేవా, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.





# చేనేత కుటుంబానికి..నేతన్న భరోసా రూ.25 వేలు





(మొదటిపేజీ తరువాయి)

చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నేతన్న భరోసా కింద ఏడాదికి ఒక్కో చేనేత కుటుంబానికి రూ.25 వేల చొప్పున ఆర్థిక సాయాన్ని అందిస్తామని ప్రకటించారు. గురువారం గుంటూరు జిల్లా, మంగళగిరిలో నిర్వహించిన 11వ జాతీయ చేనేత దినోత్సవంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు... విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సహకారంతో గతంలో ఏర్పాటైన వీవర్‌శాలను సందర్శించారు. అక్కడ చేనేత కళాకారులతో కాసేపు ముచ్చటించారు. అనంతరం ఉత్పత్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో పాల్గొని ప్రసంగించారు.

**ఈ నెల నుంచే ఉచిత విద్యుత్ అమలు**

చేనేతల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. ఈ నెల నుంచే చేనేత మగ్గాలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. 'ఉచిత విద్యుత్ పథకం' ద్వారా రాష్ట్రంలో చేనేత మగ్గాలున్న 93 వేల కుటుంబాలకు, పవర్ లూమ్స్ ఉన్న 50 వేల కుటుంబాలకు లబ్ది చేకూరుతుంది. దీనికోసం ప్రభుత్వం ఏడాదికి రూ.190 కోట్లు ఖర్చు అవుతుంది. నేతన్నలకు 50 ఏళ్లకే పింఛన్ మొదలుపెట్టింది టీడీపీనే. 92,724 కుటుంబాలకు లబ్ధి కలుగుతోంది. సామాజిక పింఛన్లు రూ.4,000కు పెంచడం ద్వారా ఏడాదికి రూ.546 కోట్లు కేవలం వీవర్స్ పెన్షన్ కోసం ఖర్చు చేస్తున్నాం' అని సీఎం చంద్రబాబు అన్నారు.

**చేనేత వైభవానికి పుట్టిల్లు మన తెలుగునేల**

చేనేత కళాకారులను చూస్తుంటే తనకు చాలా సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. భారతీయ శక్తి, సంస్కృతి, సాంప్రదాయానికి శతాబ్దాల క్రితమే ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన ఘనత మన నేత కార్మికులదేనని ప్రసంశించారు. 'ఆరుగజాల చీర అగ్గిపెట్టెలో పెట్టగలిగే నైపుణ్యం మన చేనేత కళాకారుల సొంతం. అన్నదాత అన్నంపెడితే... నేతన్న మనకు నాగరికత నేర్పాడు. మంగళగిరి, ధర్మవరం, వేంకటగిరి, ఉప్పాడ, పెడన, చీరాల, పొందూరు, మదనపల్లి, నందవరం, కోడుమూరు, ఎమ్మిగనూరు ఒక్కో ప్రాంతానిది ఒక్కో ప్రత్యేకత. ఆనాడు పొందూరు ఖద్దరును గాంధీజీ మెచ్చితే... పెడన కళంకారీ ప్రపంచాన్నే ఆకట్టుకుంది. బ్రిటీష్ వారు మన నేతన్నలు నేసిన ఉత్పత్తులను ఇంగ్లండ్ తీసుకు వెళ్లి అక్కడ విక్రయించేవారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఖద్దరు వస్త్రాలు ధరించడం, నూలు వడకటం దేశభక్తికి నిదర్శనం' అని సీఎం వివరించారు.

**జీఎస్టీని రీయింబర్స్ చేస్తాం**

గత ప్రభుత్వం విచ్చలవిడిగా అప్పులు చేసిందని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా తనకు మొదట గుర్తొచ్చేది చేనేత కార్మికుల సంక్షేమమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. 'గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో చేనేత రంగం తీవ్ర సంక్షోభంలోకి వెళ్లిపోయింది. ఆప్కో ద్వారా చేసే ఉత్పత్తులను కొనుగోళ్లను నిలిపేశారు. 2019కి ముందు నూలు, రంగుపై ఇచ్చే సబ్సిడీని ఎత్తేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చినట్లుగా చేనేత ఉత్పత్తులపై విధించే 5 శాతం జీఎస్టీని రీయింబర్స్ చేస్తాం. దీనికి ఏడాదికి రూ.15 కోట్లను ప్రభుత్వం భరిస్తుంది. రూ.5 కోట్లతో పొదుపు నిధి (థ్రిఫ్ట్ ఫండ్) ఏర్పాటు చేస్తున్నాం. 5,386 మంది చేనేత కళాకారులకు దీనితో ప్రయోజనం చేకూరుతుంది' అని ముఖ్యమంత్రి వివరించారు.

**అమరావతిలో హ్యాండ్లూమ్ మ్యూజియం**

ఎన్డీయే ప్రభుత్వం చేనేత కార్మికులకు అన్ని విధాలా అండగా ఉంటుందని, రాష్ట్రంలోని మాస్టర్ వీవర్లు, కళాకారులు ఉత్పత్తుల్లో రూ.1,375 కోట్ల టర్నోవర్ సాధించారని అన్నారు. అమరావతిలో హ్యాండ్లూమ్ మ్యూజియం ఏర్పాటు చేస్తామని సీఎం ప్రకటించారు. 'చేనేత పరిశ్రమను ముందుకు తీసుకెళ్లాలనే తపన ఉన్న పారిశ్రామికవేత్త సుచిత్రా ఎల్లాను సలహాదారుగా పెట్టుకున్నాం. వన్ ప్రొడెక్ట్, వన్ డిస్ట్రిక్ట్ కింద రాష్ట్రానికి వచ్చిన 9 అవార్డుల్లో 4 చేనేత రంగానికే వచ్చాయి. ఓఎన్‌డీసీ ద్వారా ఉత్పత్తుల మార్కెట్ విస్తరిస్తున్నాం. ఇప్పటికే 2 వేల చేనేత ఉత్పత్తులు ఓఎన్‌డీసీలో నమోదయ్యాయి. చేనేతకు చేయూతను ఇచ్చేందుకు నేషనల్ రూరల్ లైవ్లీ హుడ్ మిషన్ కింద 5 చోట్ల కొత్త హ్యాండ్లూమ్ క్లస్టర్లను ప్రారంభిస్తున్నాం. మంగళగిరి, వెంకటగిరి, ఉప్పాడ, శ్రీకాళహస్తి, రాజాంలో రూ.74 కోట్లతో ఈ క్లస్టర్ల ఏర్పాటు జరుగుతోంది. వీటి ద్వారా 11,374 మంది చేనేత మహిళలకు లబ్ధి కలుగుతుంది' ముఖ్యమంత్ర వివరించారు.

**అధికారికంగా ప్రగడ కోటయ్య జయంతి**

చేనేత వర్గాల ప్రయోజనం కోసం సత్యాగ్రహం చేసిన చేనేత సూర్యుడు ప్రగడ కోటయ్య జయంతిని ప్రభుత్వం తరపున అధికారికంగా నిర్వహిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. విజయవాడ-గుంటూరు జాతీయ రహదారిపై ఎన్నారై ఆస్పత్రి సమీపంలో ఏర్పాటు చేసిన చేనేత సర్కిల్లో ప్రగడ కోటయ్య కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.

**చేనేత కార్మికులు... టీడీపీకి అవినాభావ సంబంధం**

టీడీపీకి, చేనేత కార్మికులకు మధ్య అవినాభావ సంబంధం ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదినే నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ సగం ధరకే చీర, ధోవతి ప్రవేశపెట్టి నేతన్నకు ఉపాధి కల్పించారని చంద్రబాబు గుర్తు చేశారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగం తర్వాత అత్యధిక మంది ఆధారపడి జీవిస్తున్న రంగం చేనేత రంగం. దాదాపు 1,22,644 కుటుంబాలు ఈ రంగంలో ఉన్నాయి. అధికారంలో ఉంటే మేలు చేశాను... ప్రతిపక్షంలో ఉంటే మీ తరపున పోరాటాలు చేశాం. 2014-2019 మధ్య రూ.110 కోట్లతో చేనేత కళాకారుల రుణాలు మాఫీ చేశాం. 55,500 మంది కార్మికులకు రూ.2 లక్షల చొప్పున రూ.27 కోట్ల రుణాలిచ్చాం. 90,765 కుటుంబాలకు 100 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇచ్చాం. మరమగ్గాల కొనుగోలుకు 50 శాతం రాయితీ ఇచ్చి రూ.80 కోట్లు ఖర్చు చేశాం' అని ముఖ్యమంత్రి వివరించారు.

**లోకేష్ చరిత్ర సృష్టించారు**

పార్టీ ఆవిర్భావం నుంచి మంగళగిరిలో టీడీపీ ఒకసారి మాత్రమే గెలిచిందని, అందుకే ఆలోచించి పోటీ చేసే నియోజకవర్గం ఎంపిక చేసుకోవాలని గతంలో తాను లోకేష్‌కు సూచించానని సీఎం చంద్రబాబు వఅన్నారు. అయినా లోకేష్ మంగళగిరిలోనే పోటీచేసి మొదటిసారి 5 వేల ఓట్ల తేడాతో ఓడిన చోటే మళ్లీ 91 వేల మెజారిటీతో గెలిచారని అన్నారు. 'ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నియోజకవర్గంలో 873 మంది నేతన్నల కోసం అత్యాధునిక రాట్నాలు ఇచ్చారు. వీవర్ శాల ఏర్పాటు చేసి 20 మగ్గాలు పెట్టారు. 3 వేల కుటుంబాలకు బట్టలు పెట్టి పట్టాలు అందించారంటే అదీ పేదల పట్ల, చేనేతల పట్ల లోకేష్ చిత్తశుద్ధికి నిరద్శనం. పద్మశాలీ కార్పొరేషన్ చైర్మన్‌గా నందం అబద్దయ్య, డైరెక్టర్‌గా కందుల నాగార్జున, టీటీడీ బోర్డ్ మెంబర్‌గా తమ్మిశెట్టి జానకిదేవి, ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్‌గా జనసేన నుంచి చిల్లపల్లి శ్రీనివాస్‌ను నియమించాం' అని అన్నారు.

**సెలూన్‌లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్**

టీడీపీ ఆవిర్భావం నుంచి వెనుకబడిన వర్గాలు తోడుగా ఉన్నాయి. బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు ఇస్తే... గత ప్రభుత్వం దాన్ని 24 శాతానికి తగ్గించింది. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడే బిసిల కోసం ఆదారణ పథకాన్ని తెచ్చాం. 2014 తరువాత ఆదరణ 2 ద్వారా రూ.964 కోట్లు పనిముట్లు కోసం ఖర్చు పెట్టాం. త్వరలో ఆదరణ పథకం-3 తీసుకొస్తాం. బలహీన వర్గాలకు కూటమి ప్రభుత్వం ఎప్పుడూ బాసటగా నిలుస్తుంది. బీసీల సంక్షేమానికి రూ.47,456 కోట్లు బడ్జెట్‌లో కేటాయించాం. దేవాలయాల్లో పనిచేసే నాయిబ్రాహ్మణుల వేతనాలు రూ.25 వేలకు పెంచాం. సెలూన్‌లకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తాం. 40 వేల నాయిబ్రాహ్మణ కుటుంబాలకు లబ్ది కలుగుతుంది. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపులు కేటాయించాం. బార్లలోనూ 10 శాతం రిజర్వేషన్లు కేటాయించాం. మత్స్యకారులసేవలో పథకం ద్వారా రూ.20 వేల ఆర్థికసాయం అందించాం. వడ్డెరల కోసం 10 శాతం క్వారీలు కేటాయిస్తాం. యాదవుల కోసం పాడి పరిశ్రమలో ప్రోత్సాహం అందిస్తాం. సోలార్ విద్యుత్ ఉత్పత్తి పథకంలో బీసీలకు 3 కిలోవాట్లకు రూ.98 వేలు సబ్సిడీ ఇస్తున్నాం. రాబోయే నాలుగేళ్లలో రూ.2 లక్షల కోట్లు బీసీలకు ఖర్చుచేస్తాం. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు వచ్చేవరకూ పోరాడతాం' అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**గత ప్రభుత్వ బెదిరింపులకు బీసీలు బెదరలేదు**

వైసీపీ ప్రభుత్వం నాడు అడుగడుగునా బీసీలను అణగదొక్కిందని, అయినా ఆ ప్రభుత్వ బెదిరింపులకు బీసీలు ఏమాత్రం బెదరలేదని ముఖ్యమంత్రి అన్నారు. ప్రొద్దుటూరులో చేనేత వర్గానికి చెందిన నందం సుబ్బయ్యను, పల్నాడులో తోట చంద్రయ్యను కిరాతకంగా హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ దుర్మార్గాలకు భయపడని బీసీల కోసం నా చివరి శ్వాస వరకు పనిచేస్తా. రాష్ట్ర టీడీపీ అధ్యక్ష పదవి, స్పీకర్ పదవి సహా పలు కీలక శాఖల మంత్రి పదవులను బీసీలకే ఇచ్చాం.' అని సీఎం అన్నారు.

---

## తెనాలి, పొన్నూరులో విజిలెన్స్ దాడులు

(మొదటిపేజీ తరువాయి)




సరఫరాను గుర్తించి గుర్తించారు. వాటి అమ్మకాలకు సరైన అనుమతులు లేవనే ధ్రువీకరించి సదర సంస్థకు సంబంధించిన మొత్తం రూ.5,85,300/- విలువగల వరి విత్తనాలను సీజ్ చేశారు. వారిపై .6 ఏ క్రింద కేసు కూడా నమోదు చేయాలని ఆదేశించారు. వరి విత్తనాలను నాణ్యతను పరీక్ష నిమిత్తం శాంపిల్స్ సేకరించి ల్యాబ్ టెస్టింగ్ కోసం సిఫార్సు చేశారు. అలాగే ఈ దుకాణం నుంచి సప్లై చేయబడి తదుపరి అమ్మకాలు జరుపుతున్న పొన్నూరు పట్టణంలోని ఈనాడు సీడ్స్ ,శ్రీనివాస ట్రేడర్స్ విత్తనాల దుకాణాలపై కూడా ఏకకాలంలో తనిఖీలు నిర్వహించారు. అవే విత్తనాలకు సంబంధించి మొత్తం రూ.1,94,000 విలువ గల స్టాక్ ను గుర్తించి వాటిపై కూడా సెక్షన్ 6- క్రింద కేసుల నమోదుకు ఆదేశాలు జారీ చేశారు . ఈ తనిఖీలలో గుంటూరు విజిలెన్స్ విభాగం నుండి వ్యవసాయ అధికారి సి.హెచ్ ఆదినారాయణ, ఇన్స్పెక్టర్లు కే. చంద్రశేఖర్, పి. శివాజీ , స్థానిక వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సీజన్లో డెల్టా ప్రాంతంలో ఎక్కువగా సాగు చేయబడుతున్న వరిసాగు లో మేలు రకం గా విత్తనాలని రైతులకు అందించాలని దృఢనిచ్చయంతో అనుమతులు లేని విత్తనాలను విక్రయించే షాపుల పై చర్యలకు ఉపక్రమించారు.

---

## శాశ్వత అభివృద్ధికి పక్కా ప్రణాళికలు

**ఆర్వోబీలు, రైల్వే గేటు నిర్మాణాల ద్వారా ట్రాఫిక్ సమస్యకు చెక్**

**ముంపు ప్రాంత ప్రజలకూ మంచిరోజులు**

**గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** గుంటూరు నగరంలో వరద ముంపు, ట్రాఫిక్ సమస్యల శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు పడుతున్నాయి. కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో ఆర్వోబీలు, రైల్వే గేటు విస్తరణ వంటి పనులు పట్టాలెక్కబోతున్నాయి. వీటికి సంబంధించిన అంచనాలు, పనులు స్థితిగతులను తెలుసుకునేందుకు బుధవారం రైల్వే, మునిసిపల్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే నసీర్ సంజీవ్ నగర్, నెహ్రూ నగర్, మొండిగేటు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆర్వోబీలు, డబల్ గేటు నిర్మాణం, రైల్వే గేటు ఎక్స్ టెన్షన్ వంటి అంశాలపై అధికారులతో చర్చించారు. స్థానిక పరిస్థితులను అంచనా వేసి ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేసేందుకు పక్కా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ కేంద్రసహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రైల్వే ప్రాజెక్టులు మంజూరయ్యాయి. తెలిపారు. సంజీవ్ నగర్ రైల్వే గేటు ఆర్వోబీ మంజూరైన నేపథ్యంలో నిర్మాణ పనులు వేగవంతంగా చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. నెహ్రూనగర్ గేటు వద్ద ఇప్పటికే కుగ్లర్ రోడ్డు, నెహ్రూనగర్ రోడ్డు 60 అడుగులు నిర్మిస్తున్నామని, దీంతోపాటు నెహ్రూనగర్ రైల్వే గేటు డబుల్ లైనుగా విస్తరించాలని రైల్వే అధికారులను కోరినట్లు చెప్పారు. మూడు వంతెనల వద్ద నీరు నిల్వ ఉండకుండా డ్రెయిన్ నిర్మాణం చేపట్టామని, ఇది మోతీలాల్ నగర్ వద్ద కొందరి ఇళ్లు కోల్పోయే అవకాశముందని గుర్తించినట్లు తెలిపారు. అయితే దీనిపై రైల్వే అధికారులతో మాట్లాడి ఇళ్లు నిర్మించుకున్న వారికి ఇబ్బంది లేకుండా చేస్తున్నామని వివరించారు. ఈ డ్రెయిన్ నిర్మాణంతో మురుగు నీటి సమస్య లేకుండా పోతుందని తెలిపారు. అనంతరం సీతానగర్ గేటు ఎక్స్ టెన్షన్ చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. మొండిగేటు వద్ద అదనపు వెంట్ వే నిర్మాణానికి ఇప్పటికే నిధులు మంజూరయ్యాయని, పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని వెల్లడించారు. నగరంలో ఎన్నడూ లేని విధంగా శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి పనులు చేపట్టామని, ఇది కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా వరదలకు ముంపునకు గురయ్యే ప్రాంతాల ప్రజల సమస్యకు పరిష్కారం చూపబోతున్నామని, వారికి మంచి రోజులు రాబోతున్నాయని స్పష్టం చేశారు.

## మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేయాలంటే గుర్తింపు కార్డులు తప్పనిసరి

**గుంటూరు ఈస్ట్, మేజర్ న్యూస్ :** ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం పథకం కోసం గుర్తింపు కార్డులు తప్పని సరి. కేంద్ర, రాష్ట్రాలు జారీ చేసిన గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి తప్పనిసరి. ఆధార్ కార్డు, ఓటర్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు వంటి వాటితో మహిళలు నిర్దేశించిన బస్సులలో ఉచితంగా ప్రయాణించవచ్చు. ఈ పథకం రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనున్న నేపథ్యంలో రాష్ట్రంలో ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చు. పథకం అమలులో భాగంగా మహిళలకు జీరో ఫేర్ టికెట్లు జారీ చేస్తారు ఈ టికెట్లలో ప్రయాణ వివరాలు ఎంత డబ్బులు ఆదా అయ్యాయని వివరాలు పొందుపరచనున్నారు. వయసుతో సంబంధం లేకుండా మహిళలందరికీ ఈ పథకం వర్తింప చేయనున్నారు.

## తల్లిపాలు అమృతంతో సమానం : సాంబశివరావు



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** స్థానిక అంగన్ వాడి సెంటర్లలో తల్లిపాల వారోత్సవాల ముగింపు వేడుకలు అంగన్ వాడి కార్యకర్తలు, బాలింతలతో కలిసి నిర్వహించారు. తల్లిపాలు అమృతంతో సమానమని హెచ్ డబ్ల్యు హెచ్ఎం సాంబశివరావు అన్నారు. బిడ్డ పుట్టగానే ముర్రుపాలు తాపించటం ద్వారా రోగ నిరోధక శక్తిని పొందుతారని ఏఎన్ఎం రాణి అన్నారు. అంగన్వాడి కార్యకర్త వెంకటలక్ష్మి, బివి సామ్రాజ్యం, కుమారి, నాగ స్రవంతి, అరుణ కుమారి, సాయి తిరుమల లక్ష్మి, పాల్గొన్నారు.

## నులిపురుగుల నిర్మూలన దినోత్సవ పోస్టర్ల ఆవిష్కరణ

**మంగళగిరి, మేజర్ న్యూస్ :**

ఈనెల 12వ తేదీన జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎంటీఎంసీ ఆధ్వర్యంలో గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలో మండల స్థాయి అధికారుల టాస్క్ ఫోర్స్ సమావేశం జరిగింది. సమావేశానికి అసిస్టెంట్ కమిషనర్ పీ శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. సమావేశంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమమునకు సంబంధించిన పోస్టర్లను అధికారులు ఆవిష్కరించారు. అనంతరం స్థానిక ఇందిరా నగర్ యూపీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ అనూష మాట్లాడారు. పిల్లలలో నులిపురుగుల నిర్మూలనకు ప్రభుత్వం ఈనెల 12వ తేదీన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఒకటి నుండి రెండు సంవత్సరాల పిల్లలు అర టాబ్లెట్, రెండు నుండి మూడు సంవత్సరాల పిల్లలు ఫుల్ టాబ్లెట్ లను తీసుకోవాలన్నారు. టాబ్లెట్ ను రెండు టీ స్పూన్ల మధ్య నలిపి నీటితో కలిపి తీసుకోవాలన్నారు. మూడు నుండి 19 సంవత్సరాల పిల్లలు టాబ్లెట్ ను నమిలి మింగాలన్నారు. మధ్యాహ్నం భోజనం అనంతరం ట్యాబ్లెట్లు వేసుకోవాలన్నారు. టాబ్లెట్లు మింగటానికి ముందు, చేతులను నీటితో శుభ్రపరచుకొని టాబ్లెట్లను మింగాలన్నారు. అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను 12వ తేదీన పాఠశాలలకు పంపించి నులిపురుగుల నిర్మూలనా దినోత్సవాన్ని విజయవంతం చేయడానికి సహకరించాలన్నారు. 12వ తేదీన పాఠశాలలకు హాజరు కాని పిల్లలకు, 20వ తేదీన తిరిగి నులిపురుగుల మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మార్కండేయ కాలనీ, పెదవడ్లపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు డాక్టర్ వాసు నాయక్, డాక్టర్ సతీష్, ఐసీడిఎస్ ప్రాజెక్టు సీడీపీఓ కే సరిత, ఎంఈఓ ఉషా కుమారి, మంగళగిరి, తాడేపల్లి డిప్యూటీ తహసీల్దార్లు జీ అంకారావు, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయంలో విఏఏ లు భాగస్వామ్యం కావాలి

**నకరికల్లు మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా నకరికల్లు మండలం నకరికల్లు రైతు సేవా కేంద్రం లో నకరికల్లు మండలం మరియు కారంపూడి మండలాలకు సంబంధించిన వి ఏ ఏ ల కు మూడవ రోజు ట్రైనింగ్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా స్టేట్ రిసోర్స్ పర్సన్ రామచంద్రం, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ దేవదాస్, జిల్లా ఆడిసినల్ ప్రాజెక్టు మేనేజర్ ప్రేమ్ రాజ్ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా రామచంద్రం మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం లోకి ప్రతి ఒక్క రైతును తీసుకొని రావాలి అని తెలియ జేయడం జరిగింది.



**సార్వత్రిక 9 సూత్రాల గురించి వివరిస్తూ :**

1. భూమిని 365 రోజులు పచ్చని పంటలతో కపి ఉంచాలి. దీనివలన భూమికి నిరంతరం కార్బనం చేకూరుతుంది, అంతేకాకుండా భూమిలో సూక్ష్మజీవులు శిలీంద్రాల ఉధృతి పెరుగుతుంది, భూమి సారవంతమవుతుంది.

2. భూమిపై పంటల వైవిధ్యం పెంచాలి(15నుండి 20రకాలు) వ్యవసాయ క్షేత్రంలో పంటల వైవిధ్యం తీసుకురావాలి అంటే రక్షక పంటలు ఆకర్షణ పంటలు జీవవైవిధ్య పంటలు వేయడం ద్వారా ప్రధాన పంటకు చీడపీడల ఉధృతి తగ్గుతుంది

3. పంట వ్యర్థాలను భూమిలో కలపాలి కప్పి ఉంచాలి ఈ విధానం ద్వారా భూమికి సూర్యరశ్మి నుండి రక్షణ లభిస్తుంది భూమికి కొంతమేర కర్బన పదార్థం చేకూరుతుంది.

4. భూమిని దున్నకపోవడం ఈ విధానంలో భూమిలో సూక్ష్మజీవుల వృద్ధి జరుగుతుంది. సూర్య తాపం భూమిలోని సూక్ష్మజీవులపై పడకుండా ఉంటుంది. కర్బన శాతం గాలిలో ఆవిరి కాకుండా ఉంటుంది.

5. రైతు సొంత విత్తనం/ దేశీ విత్తనం ఈ విధానంలో రైతు తన సొంత విత్తనాన్ని తానే తయారు చేసుకోవడం వలన రైతుకి ఖర్చు తగ్గుతుంది చీడ పీడల నుండి తట్టుకునే శక్తి పంటకు లభిస్తుంది.

6. పశువుల అనుసంధానం. రైతులకు అతను ఆదాయం లభిస్తుంది. ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన ఉపకరణాలు తయారు చేసుకోవడంలో సహాయపడతాయి.

7. జీవ ఉత్ప్రేర కల వాడకం ఘనజీవామృతం, ద్రవ జీవామృతం, బీజామృతం, పంచగవ్య ఉపయోగించాలి.

8. చీడపీడల నివారణ కొరకు సహజ సిద్ధమైన కషాయాలు తయారు చేసుకుని ఉపయోగించాలి.

9. ఎట్టి పరిస్థితుల్లో రసాయన ఎరువులు రసాయన పురుగు మందులు కలుపు మందులు ఉపయోగించకూడదు.

ఈ సార్వత్రిక సూత్రాలను ప్రతి రైతు ఆచరించాలని చెప్పడం జరిగింది. దీనివలన పర్యావరణానికి, భూమికి, నీటికి ఎటువంటి హాని జరగదని చెప్పడం జరిగింది.

మండల అగ్రికల్చర్ ఆఫీసర్ దేవదాస్ మాట్లాడుతూ రసాయన వ్యవసాయం ద్వారా పండిన ఆహారం తినడం వల్ల ఆరోగ్యం పాడవుతుంది అని అలాగే భూమి ఆరోగ్యం కూడా పాడు అవుతుందని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ప్రకృతి వ్యవసాయం చేసి తన కుటుంబానికి కావాల్సిన ఆరోగ్యమైన ఆహారం పండించుకుని తినేలా చూడాలని అందరికీ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి వి ఏ ఏ లు, ప్రకృతి వ్యవసాయ జిల్లా సిబ్బంది ఎన్ ఎఫ్ ఏ అప్పలరాజు, నంద కుమార్, వై పీ స్వాతి, మాస్టర్ ట్రైనర్ బాజీ బాబు, సుబ్బారెడ్డి, మోడల్ మేకర్ హసీనా, యూనిట్ ఇంఛార్జి లు. రామ సుబ్బారెడ్డి, జ్యోతి, ఐ సి అర్ పి లు హాజరు కావడం జరిగింది.

## మాదక ద్రవ్యాలు, రోడ్డు భద్రత నియమాలపై అవగాహన సదస్సు

**– జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు**





**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా ఎస్పీ కంచి. శ్రీనివాసరావు ఐపిఎస్ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణ నందు గల కాన్ఫరెన్స్ హాల్ నందు పల్నాడు జిల్లా వ్యాప్తంగా హాజరు అయిన కాలేజి ప్రధానోపాధ్యాయులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూమాదక ద్రవ్యాల వినియోగం మానవ మనుగడకు హానికరం ఈ కార్యక్రమం ద్వారా యువతలో డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే హానికర ప్రభావాలపై అవగాహన పెంపొందించడమే ముఖ్య లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో విద్యాసంస్థలు స్వచ్ఛంద సంస్థలను భాగస్వాములను చేసి వారి సేవలను వినియోగించుకొననున్నట్లు తెలిపారు కళాశాలలో విద్యార్థుల ప్రవర్తన, నడవడిక, చదువు తదితర అంశాలపై ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా అవగాహన ఉండాలని, ప్రస్తుత సమాజంలో యువత చాలా తేలికగా మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని వీరిలో 15 నుంచి 30 సంవత్సరాల వయస్సు వారు ఎక్కువగా ఉంటున్నారని, వారు గంజాయి, డ్రగ్స్ వంటి వ్యసనాలకు అలవాటు పడి మానసిక నియంత్రణ కోల్పోయి తమ వ్యసనాలను తీర్చుకోవడానికి నేర పవృత్తి వైపు మళ్ళి నేరాలకు పాల్పడుతూ తమ భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారని, కావున తల్లిదండ్రులు – ఉపాధ్యాయులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి, వారు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా తీర్చిదిద్దేందుకు కృషిచేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అడ్మిన్ ఎస్పీ జే వి సంతోష్ మహిళా పోలీస్ స్టేషన్ నరసరావుపేట సబ్ డివిజన్ ఇంచార్జ్ డిఎస్పి వెంకటరమణ శక్తి టీం మహిళా ఎస్సైలు, సిబ్బంది మరియు పల్నాడు జిల్లా డ్రగ్స్ కంట్రోల్ ఆఫీసర్ డి సునీత నీలావతి దేవి మరియు జిల్లాలోని కళాశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ విద్య చాలా ప్రాముఖ్యమైనది

**వట్టిచెరుకూరు: మేజర్ న్యూస్ :**

ఇంజనీరింగ్ విద్య చాలా ప్రాముఖ్య మైనదని, ఇంజనీరింగ్ విద్యను అభ్యసించిన వాళ్ళు దేశం విదేశాల్లో ఉన్నత స్థానాల్లో స్థిర పడి రాణిస్తున్నారని మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ ఇండిపెండెంట్ డైరెక్టర్ ఆఫ్ బి ఈ ఎం ఎల్ శివ మకుటం అన్నారు. గురువారం మధ్యాహ్నం మండలం లోని స్థానిక పుల్లడి గుంటలోని మలినేని లక్ష్మయ్య మహిళా కళాశాలలో తొలి సంవత్సరంలోకి ప్రవేశం పొందిన బీటెక్ విద్యార్థినులకి ఇండక్షన్ కార్యక్రమం లో పాల్గొన్న శివ మకుటం మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్య ప్రాముఖ్యత గురించి భవిష్యత్తులో రాబోయే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గురించి వివరిస్తూ విద్యార్థినులు తమ కాళ్ళ మీద నిలబడి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, టెక్నికల్ మరియు నాన్ టెక్నికల్, మోటివేషనల్ డైమెన్షన్స్ ని ఉదాహరణలతో వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాఘవ, బిజినెస్ ఎంటర్ప్రెన్యూర్, సోషల్ యాక్టివిస్ట్, విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ వారి వారి శక్తికి తగ్గట్టుగా లక్ష్యాలను పెట్టుకొని ఆ లక్ష్యాల దిశగా విద్యార్థులు నైపుణ్యాలని పెంపొందించుకుంటూ విద్యారంగంలో గొప్పగా రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎకడమిక్ డీన్ ప్రొఫెసర్ కిషోర్ బాబు, డైరెక్టర్ డా కె. వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ డాక్టర్ జెట్టి అప్పారావు, ఎస్ ఎండ్ హెచ్ విభాగాధిపతి




డాక్టర్ శ్రీకృష్ణ చైతన్య, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వివా “ఇన్వేషిచర్” వేడుక



**పెదకాకాని మేజర్ న్యూస్ :** వివా స్కూల్ నందు విద్యార్థులలో నాయకత్వ నైపుణ్యాలు మరియు బాధ్యతా భావాన్ని పెంపొందించేందుకు, విద్యార్థి నాయకులను గుర్తించి అధికారికంగా బాధ్యతలు అందించు కార్యక్రమం “ఇన్వేష్చర్” ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, ఆంధ్రప్రదేశ్ ఏసిబి డైరెక్టర్ ఆర్ రాజ్యలక్ష్మి ఐసిఎస్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆమె వివా చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ తో కలసి క్రీడలు సాంస్కృతిక నాయకులు, పాఠశాల హెడ్ బాయ్, హెడ్ గర్ల్ తోపాటు జట్టు స్ఫూర్తిని పెంపొందించేలా పాఠశాలలో ఏర్పాటు చేసిన హానెస్టి, కంప్యాషన్, కరేజ్, ట్రూత్, లాయల్టీ హౌస్ లకు కెప్టెన్, వైస్ కెప్టెన్, ప్రిఫెక్ట్స్ లకు బ్యాడ్జీలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆర్ రాజ్యలక్ష్మి మాట్లడుతూ దేశ ఎదుగుదలకి సమర్ధవంత మైన నాయకుల అవసరం ఉందని అన్నారు. నెల్సన్ మండేలా స్ఫూర్తితో నాయకులు తారతమ్యాలు లేకుండా సేవ చేయాలి అని విద్యార్థి నాయకులకు సూచించారు. భవిష్యత్తు అంచనావేసి వ్యూహంతో ముందుకు అడుగువేయాలని తెలిపారు. విలువలతో జీవించడం ఎదుగుదలకు తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివా డైరెక్టర్ ఎల్ కమాండర్ కె.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ చదలవాడ సరళ, పి.వై.పి కోర్డినేటర్ ఏ.కే.మాధవి, అధ్యాపకులు పాల్గొన్నారు.

# నిరుపేద అనారోగ్య బాధితులకు అండగా ఉంటాం : మంత్రి నాదెండ్ల



**తెనాలి, మేజర్ న్యూస్ :** నిరుపేద అనారోగ్య బాధితులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. తెనాలిలోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆయన గురువారం పంపిణీ చేశారు. రూ. 12.16 లక్షల విలువ చేసే చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెనాలి నియోజకవర్గంలో ఇప్పుడు వరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 222 మందికి రూ. 2.72 కోట్ల అందించామన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేదలు వైద్య సేవల కోసం దరఖాస్తు చేసుకుంటే వాటిని ప్రభుత్వం సీఎం సహాయ నిధి నుండి ఆదుకుంటుందని చెప్పారు. గత నెల 30న కొలకలూరులో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామానికి చెందిన నాగార్జున రావు అనారోగ్యంతో బాధపడుతున్నట్లు మంత్రి మనోహర్ దృష్టికి తీసుకువచ్చారు. అద్దె ఇళ్లలో ఉంటూ ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. వెంటనే స్పందించిన మంత్రి మనోహర్ వారికి ఇంటి స్థలం కేటాయించాలని తహశీల్దారు కె వి గోపాల కృష్ణను ఆదేశించారు. గురువారం క్యాంపు కార్యాలయంలో వారికి ఇళ్లపట్టాను మంత్రి మనోహర్ అందించారు.

# తల్లి పాలు తాగే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారు



**పెదనందిపాడు, మేజర్ న్యూస్ :** పుట్టిన నాటి నుండి తల్లి పాలు తాగే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని వారికి ఎటువంటి ఆరోగ్య సమస్యలు రావని ఐసీడిఎస్ సీడీపీవో జి విజయ అన్నారు. గురువారం పెదనందిపాడు బీసీ 3 సెంటర్ లో జరిగిన తల్లి పాల వారోత్సవాల కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీడీపీవో విజయ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన 6 నెలల వరకు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని అవి చాలా శ్రేష్ఠమైనవని ఆమె చెప్పారు. తల్లి పాలు తాగే పిల్లలలో శారీరక మానసిక వికాసం ఎక్కువగా ఉంటుందని ఆమె తెలియజేసారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు ఇవ్వడం ద్వారా బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని ఆమె చెప్పారు. నీరు కు బదులుగా బిడ్డకు తల్లి పాలు ఏ సమయంలోనైనా ఇవ్వవచ్చని తద్వారా బిడ్డ ఎప్పుడు ఆరోగ్యంగా ఉంటారని ఆమె తల్లులకు, గర్భిణీ స్త్రీలకు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ సీడీపీవో విజయ నిర్మల, సూపర్ వైజర్స్ మెహరున్నిసా బేగం, జరీనా, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, గర్భిణీ స్త్రీలు, బాలింత తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు న్యాయవాది పెరికల డానియల్ ను సన్మానించిన పలువురు. అడ్వకేట్స్



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో పెరికల్ డేనియఎల్ ను మీడియేటర్ గా ట్రైనింగ్ ఇచ్చి హైకోర్టు న్యాయవాదిగా నియమించిన సందర్భముగా గురువారం. అడ్వకేట్ వేములపల్లి శ్రీనివాస్. కార్యాలయంలో. గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో అడ్వకేట్ వేములపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజం లోని నిరుపేదలకు న్యాయపరమైన సేవలు అందజేయాలని కోరారు. అడ్వకేట్ ఎం లాజరస్ మాట్లాడుతూ అందరివాడిగా గుర్తింపు పొందిన డేనియఎల్ను సన్మానించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్,. రైల్వే లో . పలు. సేవలందించి ఇప్పుడు న్యాయ సేవలను పేద ప్రజలకు అందజేసేందుకు రావడం చాలా అభినందనీయమని లాయర్ శ్రీనివాస్ గౌడ్ అన్నారు .సన్మానం పొందిన పెరికల డానియల్ మాట్లాడుతూ చాలామంది కక్షిదారులు హైకోర్టు దాకా రాలేక న్యాయం పొందలేకపోతున్నారని, మీడియేటర్ గా తన వద్దకు వచ్చిన కక్షిదారులకు తన వంతుగా అతి తక్కువ ఫీజుతో న్యాయం జరిగే వరకూ న్యాయం అందజేస్తానని తెలిపారు . ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఏ. కిషోర్ ,కె. సునీల్, రెడ్డివెంకటేశ్వరరావు ,ఏ. సుబ్బారావు, ఎన్. రవికృష్ణ, ఎం. కుమార్ ,సిహెచ్. సురేష్, బి. శ్రీనివాస్ ,తదితరులు పాల్గొన్నారు .

# చెట్ల పొదల్లో గుర్తు తెలియని వృద్ధురాలు

- మానవత్వం చాటుకున్న మంగళగిరి రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్
- వృద్ధురాలు ఆసుపత్రికి తరలింపు



**మంగళగిరి, మేజర్ న్యూస్ :**
మంగళగిరి రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ మరో మారు తన మానవత్వాన్ని చాటుకున్నారు. గురువారం మంగళగిరి – తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి చినకాకాని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలోని జాతీయ రహదారి వెంబడి చెట్ల పొదల్లో గాయాలతో పడి ఉన్న ఓ గుర్తు తెలియని వృద్ధురాలిని చికిత్స నిమిత్తం అంబులెన్స్ లో విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వృద్ధురాలు మాట్లాడలేకపోవడంతో వివరాలు తెలియరాలేదు. ఆమె వివరాలు, చిరునామా తెలిసిన వారు దయచేసి మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని రూరల్ ఎస్ఐ వెంకట్ కోరారు. వివరాలకు 86888 31363, 86888 31360, 86888 31349 లలో సంప్రదించాలని ఆయన కోరారు.



# 10న ఎస్ హెచ్ఓ లో న్యూరాలజీ ఉచిత వైద్య శిబిరం

**గుంటూరు మేజర్ న్యూస్ :** సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్ ,మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినెల రెండవ ఆదివారం “స్పెషలిస్టులతో ఉచితవైద్య శిబిరాల “లో భాగంగాఆగస్టు నెల రెండో ఆదివారం 10వ తేదీ న్యూరాలజి ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థల అధ్యక్షులు డాక్టర్ టి . సేవకుమార్ ,పావులూరి రమేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు 2/1 బ్రాడీపేట లోని ఎస్ . హెచ్. ఓ భవనంలో నిర్వహించే ఈ వైద్య శిబిరంలో ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ పి. నటరాజ పాల్గొంటారన్నారు. ఈ శిబిరానికి ముందు తల నొప్పి, పార్శ్వపు నొప్పి (మైగ్రేన్) పక్షవాతం, మూర్ఛ వ్యాధి (ఫిట్స్ )మతిమరుపు, అల్జీమర్స్ ,అరికాళ్ళలో మంటలు ,తిమ్మిర్లు (న్యూరోపతి )పార్కిన్ సోనిజం తదితర మెదడు, నరముల అనారోగ్య సమస్యలపైన ,విటమిన్ డి లోప సమస్యలు, మధుమేహ బాధితులలో భుజాల నొప్పులు తదితర అంశాలపై శాస్త్రీయ అవగాహన సభ ఉంటుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా వారు ఆ ప్రకటనలో కోరారు.

# విత్తన విక్రయ దుకాణాలపై విజిలెన్స్ దాడులు

- అనుమతులు లేని వరి విత్తనాల అమ్మకం
- విత్తనాలు సీజ్ చేసిన అధికారులు



**తెనాలి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని విత్తన విక్రయదారుల దుకాణాలపై గురువారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ విభాగం, వ్యవసాయ శాఖ అధికారులు నిర్వహించిన దాడుల్లో పలు అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. తెనాలి పట్టణంలోని గాంధీనగర్, నందుల పేట, కవిరాజా పార్క్ సమీపంలోని వినాయక ఎంటర్ప్రైజెస్ విత్తన విక్రయ దుకాణంలో తనిఖీలు నిర్వహించి పలు లోపాలను గుర్తించారు. ప్రముఖ విత్తన సంస్థకు సంబంధించి పేరుతో అనుమతులు లేకుండా వరి విత్తనాల సరఫరాను గుర్తించి వాటి అమ్మకాలకు సరైన అనుమతులు లేవనే ధ్రువీకరించారి. సదర సంస్థకు సంబంధించిన మొత్తం రూ. 5.85 లక్షల విలువగల వరి విత్తనాలను సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేశారు. వరి విత్తనాలను నాణ్యత పరీక్ష నిమిత్తం శాంపిల్స్ సేకరించి ల్యాబ్ టెస్టింగ్ కొరకు సిఫార్సు చేయడం జరిగింది. ఈ దుకాణం నుంచి సప్లై చేయబడి అమ్మకాలు జరుపుతున్న పొన్నూరు పట్టణంలోని ఈనాడు సీడ్స్, శ్రీనివాస ట్రేడర్స్ విత్తనాల దుకాణాలపై కూడా ఏకకాలంలో తనిఖీలు నిర్వహించి అవే విత్తనాలకు సంబంధించి మొత్తం 1.94 లక్షల విలువైన స్టాక్ ను గుర్తించిన్ కేసు నమోదుకు ఆదేశాలు జారీ చేశారు. ఈ తనిఖీలలో గుంటూరు విజిలెన్స్ విభాగం నుండి వ్యవసాయ అధికారి సి. హెచ్ ఆదినారాయణ, ఇన్స్పెక్టర్లు కే. చంద్రశేఖర్, పి. శివాజీ మరియు స్థానిక వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సీజన్లో డెల్టా ప్రాంతంలో ఎక్కువగా సాగు చేయబడుతున్న వరిసాగులో మేలు రకం విత్తనాలను రైతులకు అందించాలని దృఢనిచ్చయంతో అనుమతులు లేని విత్తనాలను విక్రయించే షాపుల పై చర్యలు తీసుకుంటున్నామని సంబంధిత అధికారులు తెలిపారు.

# ముగిసిన తల్లిపాల వారోత్సవాలు



**మంగళగిరి, మేజర్ న్యూస్ :**
నగరంలోని ఎంటీఎంసీ కార్యాలయంలో గురువారం ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో తల్లిపాలు వారోత్సవాల ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఐసీడిఎస్ ప్రాజెక్టు సీడీపీఓ కే సరిత ఎంటీఎంసీ కార్యాలయంలో బిడ్డ తల్లులకు బ్రెస్ట్ ఫీడింగ్ కార్నర్ ఏర్పాటు చేయాలని కోరారు. దీంతో అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు సమస్యను కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి కార్నర్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఉషా కుమారి, స్థానిక ఇందిరా నగర్, మార్కండేయ కాలనీ, పెదవడ్లపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు డాక్టర్ పీ అనూష, డాక్టర్ వాసు నాయక్, డాక్టర్ సతీష్, మంగళగిరి, తాడేపల్లి డిప్యూటీ తహసీల్దార్లు జీ అంకారావు, రిజ్వాన్, అంగన్వాడి సూపర్వైజర్లు రత్నకుమారి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## మండల కోఆర్డినేషన్ సమావేశం



**దుగ్గిరాల ,మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండల కోఆర్డినేషన్ సమావేశం. జరిగింది. సమావేశంలో ఎంపీడీవో ఏ. శ్రీనివాసరావు, దుగ్గిరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి అబ్దుల్ రెహమాన్, ఈమని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రెహమునిసా, మండల విద్యాశాఖ అధికారి లక్ష్మీనారాయణ ,ఐసీడీఎస్ సూపర్వైజర్ భవాని, హెల్త్ సూపర్వైజర్ మహమ్మద్ కాజా హాజరైనారు. డాక్టర్ ఇజాజ్ రెహమాన్ మాట్లాడుతూ ఈనెల 12న ప్రపంచ ను లి పురుగుల దినోత్సవంను పురస్కరించుకొని ఒకటి నుండి 19 సంవత్సరాల బాల బాలికలకు ఆల్బెండజోల్ బిళ్ళను ఆరోగ్య కార్యకర్తలు ,ఆశ కార్యకర్తలు ,సి హెచ్ఓలు ,ఐసిడిఎస్, అంగన్వాడీ టీచర్ల సహకారంతో కార్యక్రమం జరుగునని తెలిపారు . ఆరోజు వీలుగాని పిల్లలకు ఈనెల 20వ తేదీన మాపప్ డే గా గుర్తించి ఆల్బెండజోల్ టాబ్లెట్లు వేయవలెనని సూచించారు. ఆల్బెండజోల్ టాబ్లెట్ తీసుకోవడం వలన బాలబాలికలలో రక్తహీనతను తగ్గించబడని, శారీరిక మానసిక ఎదుగుదలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

## నకరికల్లు గ్రామపంచాయతీ నందు స్వామిత్ర కార్యక్రమం



**నకరికల్లు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో గల గృహములకు మరియు నివాస స్థలములకు యాజమాన్య శాశ్వత హక్కు పత్రములు ఇచ్చు సదుద్దేశంతో స్వామిత్వ కార్యక్రమము ప్రారంభించుట జరిగినది. అందులో భాగంగా నకరికల్లు మండలం నందు నకరికల్లు గ్రామపంచాయతీ నందు జరుగు స్వామిత్వ కార్యక్రమమును గౌరవ జిల్లా గ్రామ పంచాయతీ అధికారి,పల్నాడు శ్రీ నాగేశ్వర నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడి సర్వే బృందమునకు తగు సూచనలు జారి చేసి నిర్ణీత సమయములో సర్వే పూర్తిచేయవలేనని తెలియజేసియున్నారు. సంబధిత కార్యక్రమములో నకరికల్లు పంచాయతీ కార్యదర్శి కొమ్మవరపు వెంకట శివ ప్రసాద్ మరియు సచివాలయ సిబ్బంది పాల్గొనున్నారు.

## ఫౌండర్సును ఆదర్శంగా తీసుకోవాలి

**పెదకూరపాడు మేజర్ న్యూస్ :**మండలంలోని 75త్యాళ్ళూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పాఠశాల వ్యవస్థాపక అభివృద్ధి ప్రదాతలు,భూదాతలు గుత్తికొండ తిరుపతిరెడ్డి, కొల్లి చిన పిచ్చిరెడ్డి, వంకా జగన్నాథ రావు లను స్మరించుకుంటూ "ఫౌండర్స్ డే"ను ఘనంగా నిర్వహించారు. భూదానం చేసి,పాఠశాలలో భవనాలను నిర్మించిన మహోన్నతమైన వ్యక్తులు వారిని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని గ్రామస్తులు పాఠశాల అభివృద్ధికి సహకరించాలన్నారు. గ్రామంలో అనేక ప్రజాపయోగ పనులును చేసారని వారి ఘనతను పలువురు వక్తలు కొనియాడారు. ముందుగా వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శుభదిన్ భోజనం ఏర్పాటు చేశారు. ఈ దాతలు ముగ్గురు ఆగస్టు మాసంలోనే మరణించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డాక్టర్ ఎ. శ్రీనివాసరెడ్డి,పీసీ చైర్ పర్సన్ బి. చంద్రకుమారి,మాజీ చైర్మన్ జీ. శ్రీనివాస రెడ్డి, జె. రామిరెడ్డి,కె. పిచ్చి రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యార్థులు సామర్థ్యాన్ని మెరుగుపరుచుకోవాలి



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** స్థానిక కేసానుపల్లి లోని ఈశ్వర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ నందు బీటెక్ మరియు డిప్లొమా కోర్సులో చేరిన విద్యార్థులకు ఇనాగ్రేషన్ సెలబ్రేషన్ ను నిర్వహించాము అని నూతనముగా కళాశాలలో చేరే విద్యార్థులకు పై చదువులపై కొత్త ప్రదేశం, కొత్త వ్యక్తుల పై సహజంగా ఉండే భయాన్ని పోగొట్టి, విద్యార్థులకు స్వేచ్ఛాయుత వాతావరణాన్ని ఇనుమడింప చేసేందుకు ఇటువంటి స్నేహపూరితమైన కార్యక్రమమును తమ కళాశాలలో ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తామని ఈ సందర్భంగా విచ్చేసిన విద్యార్ధినీ విద్యార్థులకు కళాశాల నందు పని చేస్తున్న విభాగాధిపతులను అధ్యాపకులను అధ్యాకేతర సిబ్బందిని సభకు పరిచయము చేశాము అని ప్రిన్సిపాల్ డా॥ జి. నాగమల్లేశ్వర రావు తెలియచేశారు ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన సుధీర్ సంద్రా ప్రముఖ సైకాలజిస్టు మరియు పెరెంటింగ్ మెంటార్ ప్రసంగిస్తూ సామర్థ్యాన్ని మెరుగుపరుచుకోవడంలో విద్యార్థులు తాము విజయం సాధించగలమని మరియు అభివృద్ధి చెందగలమని భావించాలి. విద్యార్థులు తమ ఆత్మగౌరవాన్ని పెంపొందించుకోవడంలో సహాయపడటం చాలా ముఖ్యం. నేటి విద్యార్థులకు యొక్క ఆలోచనలు లక్ష్యం వైపు కాకుండ మత్తు వంటి చెడు వ్యసనాల వైపు వెళ్ళుతున్నాయి. క్షణికావేశలకు మరియు క్షణిక ఆలోచలకు లోనై చెడు నిర్ణయాలు తీసుకొని చిన్నపాటి నేరాలకు పాల్పడి తల్లిదండ్రులకు బాధ కలిగిస్తున్నారు. కావున మీరు మీ యొక్క లక్ష్యసాధనకు కృషి చేసుకుంటూ తల్లిదండ్రులను మీ తోటి విద్యార్థులను ఇబ్బంది పెట్ట వద్దని విధ్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణ తో కూడిన జీవన ప్రమాణాలు అలవర్చుకోవాలని హితువు చెప్పారు విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా అవగాహనతో వ్యక్తిత్వాన్ని అనుభవంతో నడవడికను చదువుతో విజ్ఞానాన్ని పెంపొందించుకొని ఈ ఆధునిక సాంకేతిక పోటీ ప్రపంచానికి తగినట్లుగా నైపుణ్యాన్ని వృద్ధి చేసుకోవలసిందిగా కళాశాల చైర్మన్ షేక్. మీరావలి కోరారు.

విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని కావలసిన అన్నిరకాల మౌలిక సదుపాయాలు రాజీలేకుండా సమకూర్చామని విద్యార్థులు పరిపూర్ణంగా ఈ సదుపాయాలను వినియోగించుకోవలసినదిగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంటు షేక్. కరీం మోహిద్దీన్ కోరారు విద్యార్థులకు సంపూర్ణ విద్యతో పాటుగా చదువు పూర్తిఅగునాటికి తగిన ఉద్యోగాలు క్యాంపస్ సెలెక్షన్స్ ద్వారా తెచ్చిపెట్టేందుకు కావలసిన ప్రత్యేక శిక్షణ పై కూడా శ్రద్ధ తీసుకుంటున్నామని కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ షేక్. మస్తాన్ షరీఫ్ తెలియచేశారు కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షేక్ . నజీమా మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని, విధ్యార్థులు చదువు పై ఏకాగ్రాత మరియు మంచి అలవాట్లు పెంపొందించుకొని తమ వ్యక్తీ గత లక్ష్యాల సాధనకు కృషి చేసుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు తదుపరి ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన సుధీర్ సంద్రా చైర్మన్ షేక్. మీరావలి సెక్రటరీ అండ్ కరస్పాండెంటు షేక్. కరీం మోహిద్దీన్ మేనేజింగ్ డైరెక్టర్ . షేక్. మస్తాన్ షరీఫ మరియు ప్రిన్సిపాల్ డా॥ జి. నాగమల్లేశ్వర రావు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షేక్ నజీమా దుశ్శాలువాలతో మరియు మెమొంటోలతో ఘనంగా సన్మానం చేశారు.



# కెఎల్ యులో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** వడ్డేశ్వరం కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో గురువారం జాతీయ చేనేత దినోత్సవాన్ని క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, కెఎల్ యూ సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభ కార్యక్రమానికి క్రాఫ్ట్ కౌన్సిల్ సెక్రటరీ రంజన , కెఎల్ యూనివర్శిటీ కార్యదర్శి డాక్టర్ కోనేరు శివ కాంచనలత, కలంకారి కళాకారుడు నాగేశ్వరరావు లు ముఖ్య అతిథులుగా హాజరయి ప్రసంగించారు. ఈ సందర్భంగా కోనేరు శివ కాంచనలత మాట్లాడుతూ చేనేత అనేది భారత దేశ జీవనాడి అని తెలిపారు. మంగళగిరిలో తయారయ్యే చేనేత వస్త్రాలలో వందశాతం కాటన్ ఉంటుందని అన్నారు. అక్కడి వస్త్రాలకు అద్దే రంగులు కూడా ప్రకృతి సహజసిద్ధమయినవని అన్నారు. ఎటువంటి మిషన్లు చేయలేని విధంగా వారు సాంప్రదాయ బద్ధంగా తయారు చేస్తున్నారని అన్నారు. వారసత్వంగా వస్తున్న చేనేతను అందరూ ఆదరించాలని కోరారు. చేనేత కళాకారులకు నానాటికి ఆదరణ తగ్గుతుందని ఆంధోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు చేనేత, హస్త కళల పట్ల అవగాహన పెంచుకోవాలని కోరారు. కార్యక్రమానికి క్రాఫ్ట్ కౌన్సిల్ సెక్రటరీ రంజన మాట్లాడుతూ ప్రముఖ స్వతంత్ర సమరయోధురాలు, కమలోపాధయాయ చటర్జీ హస్త కళలను కాపాడేందుకు సంక్షేమ వ్యవస్థను ప్రారంభించారని అన్నారు. ఆమె అడుగు జాడల్లో నడుస్తూ జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో విద్యార్థుల కోసం వివిధ పోటీలను నిర్వహించారు. క్విజ్ పోటీ, ఆర్ట్ పోటీ, హస్తనేయ వాక్, రీల్ పోటీలు విద్యార్థుల సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు ముఖ్యంగా ఆకట్టుకున్నాయి. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హస్తనేయ



స్టాల్ విద్యార్థులకు దేశీయ హస్త కళల పట్ల అవగాహన కల్పించేందుకు ఉపయోగపడింది. కలంకారి కళాకారుడు నాగేశ్వరరావు మాట్లాడుతూ తన ప్రేరణాత్మక ప్రయాణాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. ఐటీ ఉద్యోగాన్ని వదిలి తండ్రి, తాతల వారసత్వంగా వచ్చిన కళను కొనసాగించేందుకు తీసుకున్న నిర్ణయం విద్యార్థులను ప్రభావితం చేసింది. ఇంజినీరింగ్, టెక్నాలజీ విద్యార్థులు కూడా ఈ రంగంలో తనిఖీ చేసి, వ్యవసాయ, కళ ఆధారిత స్టార్టప్‌లు ప్రారంభించవచ్చని ఆయన తెలియజేశారు. విద్యార్థులందరికీ శిక్షణతో పాటు సాంస్కృతిక అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయుక్తమవుతాయని నిర్వాహకులు తెలిపారు. పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. అన్ని శాఖల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ వైస్ చాన్సులర్లు డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్. వెంకట్ రామ్, డాక్టర్ కె. రాజశేఖరరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె. సుబ్బారావు, సాక్ డైరెక్టర్ పి. సాయివిజయ్, క్రాఫ్ట్ కౌన్సిల్ సభ్యులు హాజరయ్యారు.

# ఘనంగా శ్రీకృష్ణదేవరాయలు పట్టాభిషేక మహోత్సవం

**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** శ్రీకృష్ణదేవరాయల 516 వ, పట్టాభిషేక దినోత్సవం సందర్భంగా పోరు మామిళ్ల ఈశ్వర్ రాయలసేన వారి ఆహ్వానం మేరకు కృష్ణా నది తీరాన విజయవాడ బస్టాండ్ పక్కన ఉన్న శ్రీకృష్ణదేవరాయలు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొండా ఉమామహేశ్వర రావు పాల్గొన్ని రాయలవారి పరిపాలన గురించి వారి ఔన్నత్యాన్ని గురించి వివరించారు. జగ్గయ్యపేట మాజీ శాసనసభ్యులు ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను మాట్లాడుతూ రాయలవారి జీవితం నేటి యువత అదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని,రాయల వారి జీవిత విశేషాలు గురించి వివరించారు. విజయవాడ కార్పొరేటర్ టిడిపి ఫ్లోర్ లీడర్ నెలిబండ్ల బాల మాట్లడుతూ రాయలవారు తెలుగు



బాషను తెలుగు వారి ధైర్యసాహసాలు ప్రపంచానికి చాటి చేప్పిన దక్షిణ భారత చక్రవర్తి అని తెలియజేశారు. అనంతరం కార్యక్రమం ఏర్పాటు చేసిన రాయలసేన టిమ్ వారిని అభినందించారు. కాపు జెఎసి అధ్యక్షుడు చందు జనార్దన్ మాట్లాడుతూ రాయలవారి జయంతి, పట్టాభిషేకం, వర్ధంతులను అదికారికంగా ప్రభుత్వం నిర్వహించాలని విజ్ఞప్తి చేసారు. సినియర్ కాపు నాయకులు ఆకుల శ్రీనివాస్ విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ నవనీతం సాంబ శివరావు, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి విజయవాడ పార్లమెంట్ సమన్వయకర్త అమ్మిశెట్టి వాసు ,విజయవాడ ప్రచార కమిటీ కో-ఆర్డినేటర్ తిరుపతి సురేష్,జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గం నాయకులు తిరుపతి అనూష, సెంట్రల్ నియోజకవర్గం భూపతి మహేశ్ కుమార్, పండలనేని శివ గోపాల్, బాశెట్టి ప్రసాద్, కూనపరెడ్డి రమేష్, మీసాల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ పి ఆర్ మినిస్ట్రీయల్ అసోసియేషన్ దుగ్గిరాల యూనిట్ ఎన్నిక



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** ఏపీపిఆర్ మినిస్ట్రీయల్ అసోసియేషన్ దుగ్గిరాల యూనిట్ కు 20 25 –26 వ.సంవత్సరము నుండి 20 27 ,28 వరకు సభ్యుల ఎన్నికను నిర్వహించినట్లుగా ఏపీ పి ఆర్ మినిస్ట్రీయల్ అసోసియేషన్ ఎన్నికల అధికారి వి. ప్రతాపరెడ్డి తెలిపినట్లు దుగ్గిరాల ఎంపీపీ కార్యాలయ పరిపాలన అధికారి వి. చంద్రమోహన్ గురువారం తెలిపారు. ఏపీ పి ఆర్ మినిస్ట్రీ రియల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా దుగ్గిరాల ఎంపీపీ కార్యాలయ పరిపాలన అధికారి వి. చంద్రమోహన్, వైస్ ప్రెసి.డెంట్ గా దుగ్గిరాల ఎంపీపీ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ పి. సాంబశివరావు ,సెక్రటరీగా కొల్లిపర ఎంపీపీ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ బి. శ్రీనివాసమూర్తి ,ట్రెజరర్ గా కొల్లిపర ఎంపీపీ కార్యాలయ టైపిస్ట్ షేక్ .మీరావలి, జాయింట్ సెక్రటరీగా మున్నంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జూనియర్ అసిస్టెంట్ ఎం. నాగ సరితతో పాటు ఇద్దరు జిల్లా కౌన్సిల్ మెంబర్లుగా ఎన్నుకున్నట్లుగా తెలిపారు.

# వెల్దుర్తిలో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**– ఆర్తుల ఆరోగ్యమే కూటమి ప్రభుత్వ లక్ష్యం**

**– సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :** పేదలకు ఆరోగ్య సేవలు అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. గురువారం వెల్దుర్తి మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 41,78,000 విలువైన చెక్కులను 48 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జూలకంటి మాట్లాడుతూ, “పేదరికం కారణంగా ఆసుపత్రుల్లో చికిత్స పొందలేక బాధపడుతున్న వారికి సీఎం సహాయనిధి పథకం ఓ సంజీవినిలా మారుతోంది. ఆర్థిక ఇబ్బందులతో బాధపడే ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటమే మా ప్రభుత్వ ధ్యేయం” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. లబ్ధిదారులు సీఎం చంద్రబాబు నాయుడుకు, ఎమ్మెల్యే జూలకంటికి కృతజ్ఞతలు తెలిపారు.

# చేనేతను ఛిరస్థాయిగా నిలుపుదాం

**– ఎమ్మెల్యే చదలవాడ, కలెక్టర్ పి అరుణ్ బాబు**

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** చేనేత అంటే వస్త్రం కాదు జీవన విధానమని నరసరావుపేట ఎమ్మెల్యే డా. చదలవాడ అరవింద బాబు అన్నారు. పల్నాడు కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే డా. చదలవాడ అ–రవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా చేనేత కార్మికులు నేసిన బట్టలను పరిశీలించారు. చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కార్మికులకు చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేనేత వర్గాలకు మరియు మగ్గం కార్మికులకు ఉచిత విద్య ఉచిత వైద్యం అందించబోతున్నట్లు చెప్పడం ఈ కూటమి ప్రభుత్వం అన్ని వర్గాలకు అండగా ఉంటుందని తెలియజేశారు. చేనేత రంగాన్ని నారా లోకేశ్ ప్రత్యేకంగా అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారని తెలిపారు. అదే స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం అభివృద్ధికి చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే డా. చదలవాడ తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు మరియు అధికారులు నాయకులు పాల్గొన్నారు.



# మాచర్ల మండలంలో చేనేత దినోత్సవం నిర్వహించారు

**– ప్రభుత్వం చేనేతలకు అందించిన రాయితీలపై హర్షం**



**మాచర్ల మేజర్ న్యూస్ :**

చేనేతల నేస్తం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని చేనేతలు హర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం చేనేతల ఉన్నతిని దృష్టిలో పెట్టుకొని అందించిన విద్యుత్తు రాయితీలు, జీఎస్టీ ఎత్తివేత పై మండలం పరిధిలోని కొత్తూరు గ్రామ చేనేత కార్మికుల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి చేనేత కుటుంబానికి ఉపయోగపడేలా కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని వారు స్పష్టం చేశారు. ఎప్పటినుంచో ఉన్న జిఎస్టి సమస్యను పరిష్కరించి., చేనేత ఉత్పత్తులకు ఉపశమనం కల్పించారన్నారు. తద్వారా అన్ని వర్గాల ప్రజలకు కొనుగోలు శక్తి.., చేనేతలకు ఉపాధి మెరుగు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అంత్యోదయ వర్గాల్లో చేనేతలకు సైతం అధిక ప్రాధాన్యత ఇచ్చిన చంద్రబాబు రుణపడి ఉంటామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మద్దిగపు పెద్ద వెంకటరామిరెడ్డి, చిన్న వెంకటరామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, వజ్రాల వెంకటేశ్వర్ రెడ్డి, రాజారెడ్డి, వెంకటేశ్వర నాయక్, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# ముటుకూరులో డ్రైనేజీలు శుభ్రం



**దుర్గి మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా, దుర్గి మండలలోని ముటుకూరు గ్రామం నందు గురువారం ఉదయం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో డ్రైనేజీ శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ కార్మికులు డ్రైన్లు శుభ్రం చేస్తూ కూరుకు పోయిన చెత్తను తొలగించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి గజేంద్రనాథ్ మాట్లాడుతూ, గ్రామం పరిశుభ్రతలో ఆదర్శంగా ఉండాలన్నది తమ లక్ష్యమన్నారు. గ్రామం పరిశుద్ధంగా ఉంచేందుకు ప్రతిఒక్కరు ముందుకు రావాలని అన్నారు. ప్రజలు కూడా తమ ఇంటి ముందు చెత్తను పడేయవద్దని కోరారు. ఇలాంటి శుభ్రత పనులు తరచూ చేయాలని, తద్వారా దోమలు, ఈగలు, బ్యాక్టీరియాల ద్వారా సంక్రమించే వ్యాధులను నివారించవచ్చని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి గజేంద్రనాథ్, డిజిటల్ అసిస్టెంట్ నరేష్ నాయక్, వెల్ఫేర్ అసిస్టెంట్ బాలు నాయక్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కౌలు రైతు ఆత్మహత్య

**ప్రత్తిపాడు: మేజర్ న్యూస్ :**



పండించిన పొగాకు గిట్టుబాటు ధరలు లేక వ్యవసాయం కోసం చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. సంఘటన వివరాల్లోకి వెళితే మండల పరిధిలో ని కోయవారిపాలెం గ్రామానికి చెందిన కౌలురైతు, టీడీపీ నాయకుడు, తెలుగు యువత అధ్యక్షుడు ముప్పాళ్ళ నాగార్జున చౌదరి గత సంవత్సరం 8 ఎకరాల్లో పొగాకు పంట వేశాడని, పొగాకు కు గిట్టుబాటు ధర లేక, చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక, మనస్థాపంతో పురుగుల మందు తాగాడని, స్థానికులు గమనించి గుంటూరు ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్ పిర్యాదు చేసినట్లు సమాచారం.

# ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలి : ఏపీజిఈఏ అధ్యక్షులు. ఏ .బాలచంద్రమౌళి



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** గత రెండు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని దుగ్గిరాల తాలూకా యూనిట్ అధ్యక్షులు అందే బాలచంద్ర మౌళి కోరారు. దుగ్గిరాలలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కళాశాల వసతి గృహం నందు గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో . ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నిర్వహిస్తున్న, రండి ,టి ,,త్రాగుతూ మాట్లాడుకుందాం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ ఉద్యోగుల బకాయిలు. చెల్లింపుకై నూతన విధానాన్ని అవలంబించాలని కోరారు. పెండింగ్లో ఉన్న బకాయిలు చెల్లించుటకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలు చూడాలని సూచించారు . రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్యోగుల పక్షపాతిగా సహృదయంతో. ఎంతో మేలు చేస్తారని ఆశ భావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దుగ్గిరాల తాలూకా యూనిట్ అధ్యక్షులు అందే బాలచంద్ర మౌళి, ట్రెజరర్ గుంటూరు పూర్ణ ప్రసాద్, దుగ్గిరాల ఉపాధ్యక్షులు షేక్ మీరావలి, తెనాలి యూనిట్ అధ్యక్షులు శివరాత్రి శ్రీనివాసరావు ,సభ్యులు గోనుగుంట శ్రీనివాసరావు, బసవయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గుండ్లపాడు వాసికి సీఎం సహాయనిది చెక్ అందజేత



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :** మాచర్ల నియోజకవర్గంలోని గుండ్లపాడు గ్రామానికి చెందిన తోట నారాయణమ్మకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. 55,000 చెక్కును అందజేశారు. సీఎం నారా చంద్రబాబునాయుడు సహకారంతో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చేతుల మీదుగా ఈ ఆర్థిక సాయాన్ని మంజూరు చేశారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఈ సహాయం ఎంతో ఊరటనిచ్చిందని నారాయణమ్మ హర్షం వ్యక్తం చేశారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగిన సహాయం అందజేయడంలో శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి నిరంతరంగా కృషి చేస్తున్నారని, అదేవిధంగా తనకు కష్టకాలంలో అండగా నిలిచిన స్థానిక టిడిపి నాయకులు తోట వీరాంజనేయులుకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రతి అర్హుడికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని గ్రామస్థులకు శాసనసభ్యులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.ഠ

# నులిపురుగుల నిర్మూలన మాత్రలు పంపిణీ



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :**

నులిపురుగుల నిర్మూలన మాత్రలు ఈనెల 12వ తేదీన పంపిణీ చేయనున్నట్లు మండల మానిటరింగ్ సెల్ తెలిపారు. గురువారం పెదకూరపాడు మండల పరిషత్ కార్యాలయంలో నులిపురుగుల నిర్మూలన పై పోస్టర్ ఆవిష్కరించారు. 12వ తేదీన ఒకటవ సంవత్సరం నుండి 19వ సంవత్సరం వరకు ఉన్న పాఠశాల, కళాశాల, అంగన్వాడి కేంద్రాల్లో ఉన్న విద్యార్థులందరికీ మాత్రలు పంపిణీ చేస్తామన్నారు. పంపిణీ పై ప్రణాళిక రూపొందించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎన్ ధనలక్ష్మి, ఎండిఓ సోమయాజులు, విద్యాశాఖ అధికారులు ప్రసాదరావు, సత్యనారాయణ వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడాకారులకి
# కిక్ బాక్స్ కిట్ బహుకరణ

**– తులసి గ్రూప్ చైర్మన్ రామచంద్ర ప్రభు**




**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :**
ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కిక్ బాక్సింగ్ క్రీడాకారులకు తులసి గ్రూప్ చైర్మన్ తులసి రామచంద్ర ప్రభు మనుమడు ఆదిత్య చంద్ర కలసి రూ. 70వేల విలువ గల కిక్ బాక్సింగ్ కిట్స్ క్రీడాకారులకు గురువారం అందజేశారు. ఆగస్ట్ 10 వ, తేదీన విశాఖపట్నంలో జరగ బోయే ఆంధ్ర రాష్ట్ర కిక్ బాక్సింగ్ క్రీడలలో పాల్గొనే క్రీడాకారులకు ఈ క్రీడా పరికరాలు బాగా ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. కిక్ బాక్సింగ్ కొరకు బాగా కష్టపడి, ఉన్నతమైన శిక్షణ తీసుకుని అంతర్జాతీయ స్థాయిలో పథకాలు సాధించాలని కోరారు. తనకు కూడా టెన్నిస్,కబడ్డీ, కోకో ఆటలలో ప్రావీణ్యం ఉందని తెలియజేశారు.
అనంతరం ఏషియన్ కిక్ బాక్సింగ్ స్పోర్ట్స్ క్లబ్ – గుంటూరు కోచ్, అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ రిఫరీ చెన్న పవన్ కుమార్ కి కిట్స్ మొత్తాన్ని హ్యాండ్ ఓవర్ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలశెట్టి రమేష్, ఏషియన్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్ యాసం కోటి నాగబాబు , క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత
శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని
ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా
మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని
ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం..
టి.బాలు
బ్రాంచ్ మేనేజర్,
సెల్: 9440747307
ఎన్.లక్ష్మీనారాయణ
రీజనల్ మేనేజర్
సెల్: 6301107116
విలేఖరులు కావలెను..
వినుకొండ : శావల్యాపురం, నూజెండ్ల
నరసరావుపేట : రొంపిచర్ల,
నరసరావుపేట రూరల్
పెదకూరపాడు : బెల్లంకొండ, క్రోసూరు,
అచ్చంపేట, అమరావతి
సత్తెనపల్లి : నకరికల్లు
తెనాలి : తెనాలి రూరల్, కొల్లిపర
ప్రత్తిపాడు : పెదనందిపాడు,
కాకుమాను, వట్టిచెరుకూరు
మంగళగిరి : తాడేపల్లి, మంగళగిరి

# హెూమ్ కంపోస్ట్, క్లస్టర్ కంపోస్ట్ తయారీ ప్రోత్సహిస్తాం

**– నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**



**గుంటూరు మేజర్ న్యూస్ :**
గుంటూరు నగరపాలక సంస్థ చేపట్టిన మిషన్ గ్రీన్ గుంటూరులో భాగంగా ప్రతి ఇంటిలో, అపార్ట్మెంట్లలో హెూమ్ కంపోస్ట్, క్లస్టర్ కంపోస్ట్ తయారీ ప్రోత్సహిస్తామని, అందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. గురువారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్ లో అపార్ట్మెంట్ అసోసియేషన్ల ప్రతినిధులతో మిషన్ గ్రీన్ గుంటూరుపై ప్రత్యేక సమావేశం జరిగింది.
ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పర్యావరణ హిత గుంటూరే లక్ష్యంగా గుంటూరు నగరపాలక సంస్థ మిషన్ గ్రీన్ గుంటూరు కార్యక్రమం చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా ఈ సీజన్ లో దశలవారీగా 5 లక్షల మొక్కలను నాటడం ద్వారా పచ్చదనం పెంపు, పారిశుధ్య పనులలో మెరుగుదల, వ్యర్ధాలను తడిపొడిగా వేరు చేసి తీసుకోవడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం, విక్రయం నిషేదం, నగరంలోకి వచ్చే ప్రధాన మార్గాలు, జంక్షన్లు, ఐలాండ్స్, పార్క్ లు, డివైడర్లపై పచ్చదనం పెంపు వంటి చర్యలు పగడ్బందీగా తీసుకొబోతున్నామని తెలిపారు. గత ఏడాది కాలంలో పారిశుధ్య మెరుగుదలకు తీసుకున్న చర్యలు, ప్రజలు సహకరించినందు వలన గుంటూరు నగరపాలక సంస్థ జాతీయ స్థాయిలో స్వచ్ఛ సూపర్ లీగ్ నగరాల సరసన నిలిచిందన్నారు. అపార్ట్మెంట్లలో ప్రధానంగా హెూం, క్లస్టర్ కంపోస్ట్ తయారీ, మొక్కల పెంపకం చేయడానికి ముందుకు రావాలని, అందుకు ఐటిసి సహకారంతో తగిన అవగాహన కల్గిస్తామని తెలిపారు. కంపోస్ట్ తయారీ చేసే వారి ఆస్తి పన్నులో రాయితీని అందించడానికి ప్రభుత్వంలో ప్రతిపాదన ఉందని, గుంటూరు నగరంలో కంపోస్ట్ తయారీ చేసే విధానంను అపార్ట్మెంట్లు, ఇళ్ల వారీగా థర్డ్ పార్టీల ద్వారా ఆడిట్ చేసి, బాగా చేసే వారికి ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. త్వరలో కంపోస్ట్ తయారీపై వర్క్ షాప్ నిర్వహిస్తామని, వార్డ్ సచివాలయాల వారీగా ప్రజలకు అవగాహన కల్గించి, తద్వారా క్లీన్, గ్రీన్ గుంటూరు సాధనకు కృషి చేస్తామని తెలిపారు. సమావేశంలో ఐటిసి ఫినిష్ మేనేజర్ నారాయణ, పర్యావరణ విద్య నోడల్ అధికారి తిరుపతిరెడ్డి, జిఎంసి సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కన్సల్టెంట్ అనిల్ కుమార్, అపార్ట్మెంట్ అసోసియేషన్ ప్రతినిధు తదితరులు పాల్గొన్నారు.

## చేనేతలకు వరాలు ప్రకటించిన
# సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కు రుణపడి ఉంటాం

**– టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు**



**మంగళగిరి, మేజర్ న్యూస్ :**
జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా మంగళగిరిలో వీవర్ శాల వద్ద జరిగిన కార్యక్రమంలో నారా లోకేష్ ప్రతిపాదనల మేరకు చేనేతలకు ప్రకటించిన 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఒక ఊరట అనుకుంటే చేనేత కార్మికులకు నేతన్న భరోసా పేరుతో ప్రతి ఏటా రూ. 25 వేల రూపాయలు అందించే పథకం చేనేతలకు ప్రాణం పోసిందని తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు అన్నారు. గురువారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ దేశంలో చేనేత పరిశ్రమ కోసం నిరంతరం పోరాడిన మాజీ రాజ్యసభ సభ్యులు చేనేత పితామహుడు కీర్తిశేషులు ప్రగడ కోటయ్య గారి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని, మంగళగిరిలో నిర్మించే అతి పెద్ద పార్కుకు ప్రగడ కోటయ్య పార్కుగా పెట్టేందుకు నిర్ణయించామని చెప్పడం తో పాటు ఆయన జయంతి వేడుకలను రాష్ట్రప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని మంత్రి నారా లోకేష్ ప్రతిపాదించడం రాష్ట్రంలోని చేనేత వర్గాలకు ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. చేనేత పై ఉన్న ఐదు శాతం జీఎస్టీ ని కూడా ప్రభుత్వమే భరిస్తుందని, సహకార సంఘాల కార్మికులకు చెల్లించాల్సిన ఐదు కోట్ల త్రిఫ్ట్ ఫండ్ రిలీజ్ చేయడం, చేనేత సహకార సంఘాలలోని కార్మికులకు ఎంతో ఊరట కలిగించిందన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా మంగళగిరిలో ఈ వరాలు ప్రకటించటం ఒక అద్భుతం గానే భావిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా పద్మశాలి సాధికారిక కమిటీ కన్వీనర్ బట్టు సదానంద శాస్త్రి, కార్యవర్గ సభ్యులు వంగర లక్ష్మయ్య, జంజనం వెంకట సుబ్బారావు, జొన్నాదుల బాలకృష్ణ, ఎనిమిదవ వార్డు పార్టీ ప్రధాన కార్యదర్శి జొన్నాదుల నాగమల్లేశ్వరరావు, 9వ వార్డు పార్టీ ప్రధాన కార్యదర్శి అనుముల శ్రీనివాసరావు, నందం బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# సి 5 సీటు మాకొద్దు బాబు

**– పురపాలక సంఘంలో మారుతున్న తీరు**

**తెనాలి, మేజర్ న్యూస్ :**
తెనాలి పురపాలక సంఘ కార్యాలయంలోని సీ –5 సీటు మాకొద్దు బాబు అని ఉద్యోగులు వెనుకంజ వేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పురపాలకనసంఘంలో కొత్తపోకడలు కనిపిస్తున్నాయి. సీటు వదలనని ఒకరు ఆ సీటు మాకొద్దు బాబు అని మరికొందరు కాలయాపన చేస్తున్నారు. దీంతో కార్యకలాపాలకు కాలం చెల్లిపోతున్నది. గతంలో ఈ సీటులో పనిచేసే ఉద్యోగిని అవినీతి ఆరోపణలు, విమర్శలు వెల్లువెత్తిన నేపథ్యంలో బదిలీ అయ్యారు. ఆ స్థానంలో నియమించిన మరో మహిళా ఉద్యోగినిని విధుల్లో చేరేందుకు విముఖత వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు కారణం గతంలో పనిచేసిన ఉద్యోగిని బెదిరింపులా లేకా పని భారమా, గతంలో జరిగిన అవకతవకలు వారి మీద పడుతాయా అన్న భయమా అన్నది ఉన్నతాధికారులకు సైతం అంతుపట్టని రహస్యం. దీంతో ఆ సీటుపై సర్వత్రా ఉత్కంఠతో నెలకొంది. సుమారు పది రోజులుగా ఆ స్థానంలో ఉద్యోగిని నియమించకపోవడంతో కార్యకలాపాలు అడ్డంకులు ఏర్పడుతున్నట్లు సమాచారం. ఇప్పటికే అనర్హులను అందలం ఎక్కిస్తున్నారన్న ఆరోపణలు హోల్ చల్ చేస్తున్న నేపథ్యంలో ఇటువంటి సంఘటనలు మరింత ఊతమిస్తున్నాయి. తెనాలి పురపాలక సంఘంలోని మేనేజర్ కార్యాలయంలో సీ%–%5 సీటు ఉంది. దీనిలో పనిచేసే ఉద్యోగులు సచివాలయ ఉద్యోగుల విధులకు సంబంధించిన అన్ని పనులు చూస్తు ఉంటారు. గతంలో భారతి అనే
గుమస్తా పనిచేస్తూ వచ్చింది. ఆమె పై పలు ఆరోపణలు రావడంతో అధికారులు ఆమెను కొత్తపేటలోని మున్సిపల్ స్కూల్కు బదిలీ చేశారు. ఆ స్థానంలో రెవెన్యూ విభాగంలో పనిచేసే సీనియర్ అసిస్టెంట్ విజయశాంతిని నియమించారు. ఇలా జరిగి వారందాటుతున్న ఆమె బాధ్యతలు స్వీకరించలేదు. అంతేకాకుండా తనను వేరే విభాగానికి మార్చాలని అధికారులపై ఒత్తిడి తేవడంతో ఇంజనీరింగ్ విభాగంలో పనిచేసే రవీంద్రను బుధవారం ఆ స్థానంలో నియమించి ఆమెను ఇంజనీరింగ్ సెక్షన్కు బదిలీ చేశారు. ఇది ఇలా ఉంటే ఇంజనీరింగ్ సెక్షన్లో కూడా తాను పనిచేయలేనని, మరో విభాగానికి బదిలీ చేయాలని ఆమె అధికారులపై రాజకీయ ఒత్తిడిలు తీసుకోరావడం వివాదస్పదంగా మారింది. దీంతో అధికారులు ఆమెను సీ%–%5 సీటులో కొనసాగించాలా లేక ఇంజనీరింగ్ విభాగానికి పంపాలా అనే మీమాంస కొనసాగుంది. మొత్తం మీద సీ%–%5 సీటు హాట్ టాపిక్ గా మారిందని చెప్పవచ్చు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలన్నిటికీ పురపాలక సంఘంలో షాడోల పెత్తనమే ఉద్యోగుల సమస్యలకు, భయానికి కారణమని గుసగుసలు వినిపిస్తున్నాయి. మరి ఇప్పటికైనా అధికారి సమస్యను ఏ విధంగా పరిష్కరిస్తారన్నది ప్రశ్నార్థకంగా మారింది.

## నాయీబ్రాహ్మణుల
# అభ్యున్నతి తెదేపాతోనే సాధ్యం: మద్దిరాల గంగాధర్

**పెదకూరపాడు మేజర్ న్యూస్ :**
నాయి బ్రాహ్మణుల అభ్యున్నతిని తేదేపాతోనే సాధ్యమని నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మద్దిరాల గంగాధర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన ఎన్నికల్లో నాయీబ్రాహ్మణుల కష్టాలను గుర్తించిన సీఎం చంద్రబాబు ఉచిత విద్యుత్ ను 200 యూనిట్ల వరకూ అందిస్తానని హామీ ఇచ్చారని అన్నారు. ఆ ప్రకారంగా నాయీబ్రాహ్మణులందరికీ ఉచిత విద్యుత్ ను 150 నుంచి 200 యూనిట్లకు పెంచుతూ మంత్రివర్గ సమావేశంలో ఆమోదించడంపై సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. నాయీబ్రాహ్మణులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చడంపై నాయిబ్రాహ్మణులు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా కేటగిరీ–I సర్వీస్ కింద 40,808 సెలూన్ షాపులు గుర్తింపు పొందాయన్నారు. ఈ షాపులన్నింటికీ నెలకు 200 యూనిట్ల మేర ఉచిత విద్యుత్ అందించనున్నట్లు తెలిపారు. దేవాలయాల్లో పనిచేసే నాయీబ్రాహ్మణులకు ఇచ్చే గౌరవ వేతనం రూ. 20 వేల నుంచి రూ. 25 వేలకు పెంచిన ఘనత సీఎం చంద్రబాబుగాదని అన్నారు. నాయీబ్రాహ్మణులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమని వెల్లడించారు.